## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబుబ్‌నగర్,నాగకర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను


Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 63 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 9 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00


## జాతీయ భద్రతలో
# రాజీపడ్డ కాంగ్రెస్

- ముంబై దాడులకు ఎందుకు ప్రతీకారం తీర్చుకోలేదు
- ప్రతీకారం తీర్చుకోకుండా అడ్డుకున్నదెవరు
- తమకు జాతీయ భద్రతే ముఖ్యమన్న ప్రధాని మోడీ






(ఆకాంక్ష న్యూస్)

ముంబై, అక్టోబర్ 8 : 2008 ముంబై ఉగ్రవాద దాడుల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన 'బలహీనత'ను ప్రదర్శించిందని ప్రధాని మోడీ ఆరోపించారు. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ఈ రోజు ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ హయాంలోని యూపీఏ పాలనపై విమర్శలు గుప్పించారు. అప్పటి రాజకీయ నిర్ణయాలు మరో దేశం నుంచి వచ్చిన ఒత్తిడి ద్వారా ప్రభావితమయ్యాయని ఆరోపించారు. ముంబై దేశంలోని అత్యంత శక్తివంతమైన నగరాల్లో ఒకటి అని, అందుకే ఉగ్రవాదులు 26/11 దాడులకు తెగబడ్డారని అన్నారు. ఇటీవల, కాంగ్రెస్ మాజీ హోం మంత్రి పి. చిదంబరం ముంబై ఉగ్రదాడుల గురించి మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల ఒత్తిడి వల్ల తాము పాకిస్తాన్‌పై దాడి చేయలేదని చెప్పారు. ముంబై దాడుల తర్వాత మన భద్రతా దళాలు పాకిస్తాన్‌పై దాడి చేయడానికి సిద్ధమయ్యాయని, కానీ వేరే దేశం ఒత్తిడి కారణంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భద్రతా బలగాలను ఆపిందని చిదంబరం అన్నారు. దీనిపై

2లో

# స్థానిక ఎన్నికలకు నేడు నోటిఫికేషన్

- హైకోర్టులో విచారణ ఉన్నప్పటికి ప్రక్రియ మొదలు
- అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో మంత్రుల మంతనాలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గురువారం యథావిధిగా నోటిఫికేషన్ విడుదల కానుంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉదయం 10.30 గంటలకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ నేటికి వాయిదా పడినప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ పక్రియ మాత్రం ఆటంకం లేకుండా ముందుకు సాగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. విచారణ సందర్భంగా సుదీర్ఘ వాదనలు జరిగినప్పటికీ, తదుపరి విచారణను నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. దీంతోమరిన్ని వాదనలు వినిపిస్తామని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే, రేపటి నోటిఫికేషన్ ఇవ్వకుండా చూడాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాదులు చేసిన వాదనలను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ రేపటికి వాయిదా పడిన వెంటనే, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో రాష్ట్ర

2లో




# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో వాదనలు
## విచారణ తిరిగి నేటికి వాయిదా వేసిన కోర్టు

- సమగ్ర కులగణన... బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం వాదనలు
- జీవోను కొట్టేయాలని పటిషనర్ తరపు లాయర్ వాదన
- తిరస్కరించిన ధర్మాసనం... ట్రిపుల్ టెస్ట్ విధానంపై ప్రశ్న
- గవర్నర్ దగ్గర పెండింగ్ బిల్లు... అసెంబ్లీ తీర్మానాలపై ఆరా

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో వాదప్రతివాదనలు సాగాయి. ఇరు పక్షాలు తమ వాదనలను ధర్మాసనం ముందు బలంగా వినిపించాయి. ఇప్పటికే స్తానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చినందున ప్రభుత్వం జీవో ఇవ్వాల్సి వచ్చిన ఆవశ్యకతను ప్రభుత్వం కోర్టు ముందు ఉంచింది. వాదనలు విన్న ధర్మాసనం బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు తీర్పును నేటికి వాయిదా వేసింది. తిరిగి నేటి మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది?, ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా, బీసీ రిజర్వేషన్ల పక్రియ ఎలా నిర్వహించారు, కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా, ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయ్యిందా అని ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరారు. ఇదిలాఉండగా, నామినేషన్లు వేయకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్లు కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం.. జీవో 9ని జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల చేస్తూ సముద్రాల రమేశ్, బుట్టెంగారి మాధవరెడ్డి.. పిటిషన్ దాఖలు చేశారు. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు మంగళవారం ఈ పిటిషన్‌లు దాఖలు చేశారు. ఇదిలాఉండగా, బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టు విచారణలో ట్రిపుల్ టెస్ట్ అంశం కీలకంగా మారింది. ట్రిపుల్ టెస్ట్‌ను పాటించకుండా రిజర్వేషన్లపై చట్టం చేయలేరంటూ పిటిషనర్ తరపు లాయర్ వాదించారు. 50 శాతం రిజర్వేషన్ల పరిధి దాటడం రాజ్యాంగ

2లో

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

- హామీలను అమలు చేయలేక చతికిల పడ్డ ప్రభుత్వం
- బాకీకార్డులను విడుదల చేసిన వేముల ప్రశాంత్ రెడ్డి



(ఆకాంక్ష న్యూస్)

నిజామాబాద్, అక్టోబర్ 8 : కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సూచించారు. నయ వంచక కాంగ్రెస్ పాలనను ప్రజల్లో ఎండగట్టాలని ఆయన సూచించారు. వివిధ పథకాల ద్వారా ప్రజలకు కాంగ్రెస్ బాకీ పడ్డ డబ్బులు చెల్లిస్తేనే ఓటు వేస్తాం అని మీ ఇంటికి ఓటు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నీలదీయండి అని ప్రశాంత్ రెడ్డి పేర్కొన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీలో ప్రజలకు స్వయంగా కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రశాంత్ రెడ్డి పంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రజలకు బాకీ ఉన్న హామీలను కాంగ్రెస్ బాకీ కార్డు రూపంలో ప్రజలందరికీ చేరవేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమం' ను బాల్కొండ నియోజకవర్గం వ్యాప్తంగా విస్తృతంగా చేపడతామని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను పూర్తిగా మోసం చేసిందని, ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. ప్రజల పట్ల ఈ కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని, వంచనను బయటపెట్టడానికి బీఆర్ఎస్ పార్టీ 'బాకీ కార్డు' రూపంలో ప్రజల్లోకి తీసుకు వస్తోందని పేర్కొన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని ఎమ్మెల్యే అన్నారు. మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్ని అమలు చేస్తాం అని ఎన్నికల్లో ప్రతి వేదికలో చెప్పారు. ప్రజలను నమ్మించడానికి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ కార్డులను పంచి ప్రజలను

2లో

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

- పిసిసి చీఫ్ నివాసంలో ఇరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడం తో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య

2లో

## 12న పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్

- ఐదు జిల్లాలను ఎంపిక చేసిన కేంద్రం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్8 : ఈ నెల 12వ తేదీన రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు. మన రాష్ట్రంలో పోలియో చివరి కేసు 2007లో నమోదు అయింది. మన దేశంలో 2011లో చివరి కేసు నమోదు అయింది. గత 3 సంవత్సరాలు గా

2లో

## ఆర్టీసిని విధ్వసం చేసిన వారి
# మొసలి కన్నీరు

- ఛలో బస్ భవన్ పేరుతో రాజకీయ కుట్రలు
- బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం ప్రభాకర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : బీఆర్ఎస్ పార్టీ చేపట్టబోతున్న ఛలో బస్ భవన్ కార్యక్రమంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఛలో బస్ భవన్ చేపట్టేవారు ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ఛలో బస్ భవన్‌తో అనవసరమైన రాజకీయ కుట్రకు తెరలేపుతున్నారని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికులపై కేసులు పెట్టిన వాళ్లు ఈ రోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

2లో

# బస్ ఛార్జీల పెంపునకు నిరసన
## నేడు బిఆర్ఎస్ చలో బస్ భవన్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : నగరంలో బస్ ఛార్జీల పెంపును నిరసిస్తూ..ఛలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు గురువారం బస్ భవన్ దగ్గర బీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టనున్నారు. సిటీలో ఆర్టీసీ ఛార్జీల పెంపును ఖండిస్తూ.. బీఆర్ఎస్ ఆందోళనకు దిగనుంది. ఈ నేపథ్యంలో మెహిదీపట్నం నుంచి బస్ భవన్ వరకు ఆర్టీసీ బస్సులో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఇతర నేతలు ప్రయాణం చేయనున్నారు. బస్ భవన్‌కు చేరుకుని





ఆర్టీసీ ఎండీకి ఛార్జీల పెంపుపై మెమోరాండం ఇవ్వనున్నారు. ఈ మేరకు బస్ భవన్ ముందు ధర్నా చేపట్టి సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేయనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలో నడిచే అన్ని బస్సుల్లో ఛార్జీలు పెంచిన విషయం తెలిసిందే. సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఈ-ఆర్డినరీ, ఈ-ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్, ఈ-మెట్రో, ఏసీ సర్వీసుల్లో ఛార్జీలు పెంచింది. ఈ మేరకు మొదటి మూడు స్టేజిలకు రూ.5, 4వ స్టేజి నుంచి రూ.10

2లో

## జూబ్లీహిల్ ఎన్నికల్లో
# కలసికట్టుగా కృషి

- పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపే లక్ష్యం
- ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి
- పార్టీ నేతలకు కేటీఆర్ దిశానిర్దేశం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కలిసి కట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి నేతలకు కేటీఆర్, హరీశ్‌రావు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, దాన్ని సమర్థంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈమేరకు బుధవారం

2లో

# గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటాం

## - ఏ ఒక్కరికీ అన్యాయం జరగరాదు - 2 లక్షల ఉద్యోగాల హామీని నెరవేర్చండి

## - గన్ పార్క్ వద్ద విద్యార్థులకు మద్దతుగా కవిత దీక్ష



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. గన్ పార్కు అమరవీరుల స్తూపం వద్ద గ్రూప్-1 అభ్యర్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దని చెప్పారు. అభ్యర్థులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. పారదర్శకంగా పరీక్షలు పెట్టండి. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలే ఇచ్చారు. ఇవి తప్పుడు పరీక్షలు. కాంగ్రెస్ కోసం వారిని ఎంపిక చేశారు. ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలి. మిమ్మల్ని విద్యార్థులు నమ్మారు.. వారి పక్షాన నిలబడండి. మూల్యాంకనం సరిగా జరగాలి. కోర్టుల్లో జడ్జీలకు అర్థం అయ్యేదాకా పోరాటం చేస్తాం. గ్రూప్-1 నియామకాలను రద్దు చేసి.. మళ్లీ పరీక్ష నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత బుధవారం నిరసనకు దిగారు. నిరుద్యోగులకు మద్దతుగా ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. విద్యార్థుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కొంత మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రూప్ 1 పెట్టారా అని ప్రశ్నించారు. తెలిసో తెలియకనో గత పదేళ్లలో గ్రూప్ 1 పెట్టలేదన్నారు. నిరుద్యోగులతో అధికారంలోకి వచ్చి వాళ్ళనే రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పరీక్ష రాసిన విద్యార్థులు.. ఉద్యోగాలు వచ్చిన విద్యార్థులు రాసిన పేపర్లు బయట పెట్టమని అడుగుతున్నారన్నారు. 50 వేల పాత ఉద్యోగాలు ఇచ్చి తాము ఇచ్చినం అని అంటున్నారని విమర్శించారు. ప్రొఫెసర్ హరగోపాల్‌ను స్వయంగా కలుస్తామని.... వ్యవస్థ ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులలో నిరుద్యోగులను మోసం చేస్తే కుర్చీలో నుంచి తీసి బయట పడేస్తారని హెచ్చరించారు. ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ మీటింగ్ ఉందన్నారు. ప్రజా ఆగ్రహానికి గురికావొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగాలు వచ్చిన వారిపై తమకు కోపం లేదని.. అక్రమంగా తెచ్చుకున్న వారిపైనే కోపమని కవిత స్పష్టం చేశారు.

# బిసి రిజర్వేషన్లపై ఇంప్లీడ్ పిటిషన్

## - కూనంనేని, ఆర్ కృష్ణయ్య, ఇందిరా శోభన్‌ల దాఖలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రిజర్వేషన్ల పెంపు జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే విషయమై సుప్రీంకోర్టులో కేసు వివరాలను సీజే అడిగి తెలుసుకున్నారు. రిజర్వేషన్ల అంశాన్ని హైకోర్టులో తేల్చుకోవాలని సుప్రీంకోర్టు పిటిషన్లను డిస్మిస్ చేసిందని ఏజీ గుర్తుచేశారు. ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ను సవాలు చేస్తూ బి. మాధవరెడ్డి, సముద్రాల రమేశ్‌లు పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. జీవోను సమర్థిస్తూ తమను ప్రతివాదులుగా చేర్చాలంటూ.. సోమ, మంగళవారాల్లో పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. మంగళవారం సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, కాంగ్రెస్ నేతలు చరణ్‌కౌశిక్ యాదవ్, ఇందిరా శోభన్ తదితరులు ఈ పిటిషన్‌లు వేశారు.




## నేటి తీర్పు ఎలా ఉంటుందో అన్న టెన్షన్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో బుధవారం విచారణ వాయిదా పడింది. అయితే విచారణ ప్రారంభమైన కాసేపటికే వాయిదా వేస్తూ ధర్మాసనం ప్రకటించింది. మధ్యాహ్నం 12.30 గంటలకు వాయిదా వేసింది హైకోర్టు. తొలుత విచారణ ప్రారంభమవగానే.. రిజర్వేషన్లపై ప్రస్తుత పరిస్థితి ఏంటని ప్రశ్నించింది హైకోర్టు. సుప్రీంకోర్టులో జరిగిన విచారణపైనా హైకోర్టు ధర్మాసనం ఆరా తీసింది. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని పేర్కొన్న ధర్మాసనం.. విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. కాగా, బీసీ రిజర్వేషన్లపై 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. అన్ని పిటిషన్లను కలిపి మధ్యాహ్నం హైకోర్టు విచారించింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వి కోర్టులో వాదనలు వినిపించారు. కాగా, బీసీ రిజర్వేషన్లపై అంశంపై తెలంగాణ హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో అని తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపనుంది. హైకోర్టు నిర్ణయంతో స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యం తేలనుంది. సుప్రీంకోర్టు గత తీర్పుల ప్రకారం.. రిజర్వేషన్లు 50 శాతం మించడానికి అవకాశం లేదు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం రిజర్వేషన్లు 67 శాతానికి పెరిగాయి. బీసీలకు 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించింది ప్రభుత్వం. హైకోర్టు ఒకవేళ ఈ జీవోను కొట్టివేస్తే స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడే అవకాశం ఉంది.

# 12న పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్

మొదటిపేజీ తరువాయి

బంగ్లాదేశ్, పాకిస్తాన్ తదితర దేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర వైద్యారోగ్య శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో.. ఆయా దేశాల నుంచి రాకపోకలు జరుగుతున్న దేశంలోని పలు జిల్లాల్లో పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా 290 జిల్లాలను ఎంపిక చేయగా, అందులో మన రాష్ట్రం నుంచి 5 జిల్లాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, హన్మకొండ ఉన్నాయి. ఈ ఐదు జిల్లాలతోపాటు వరంగల్ జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలోనూ వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

మొదటిపేజీ తరువాయి

కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. ఎక్కడ మాట్లాడినా కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సహచర మంత్రివర్గానికి కూడా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల పార్టీ అని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడింద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నేను ఆ మాట అనకపోయినా క్షమాపణలు చెబుతున్నా. పత్రికా కథనాలతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నా. మంత్రి అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు. కాంగ్రెస్ నేతలమంతా సామాజిక న్యాయం కోసం పని చేస్తాం అని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్.. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నట్లుగా వ్యాఖ్యలు సోషల్‌మీడియా లో రావడం.. వాటిపై లక్ష్మణ్‌కుమార్ ఓ వీడియో విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. తనపై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని అందులో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఈ ఇద్దరు మంత్రుల మధ్య ఉన్న విభేదాలు.. ఇప్పుడు బహిర్గతమయ్యాయన్న చర్చ జరిగింది. తాజాగా బుధవారం మహేశ్ కుమార్ గౌడ్, ముఖ్య నేతల చొరవతో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య వివాదం ముగిసింది. దీంతో పార్టీలో ఐక్యతను రక్షించేందుకు సంకేతం ఇచ్చారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, అడ్లూరి లక్ష్మణ్ ఇబ్బంది పడ్డారు. అందుకే భేషరతుగా క్షమాపణ చెప్పడం జరిగింది. అన్ని విషయాలు కుటుంబ సంబంధ సమస్యలుగా మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు ఈ సమస్యను ఇంతటితో ముగించాలనే కోరుతున్నాను అని స్పష్టం చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్త, నాయకుడు ఐక్యంగా పని చేయాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు వాదనలు

మొదటిపేజీ తరువాయి

విరుద్ధమన్నారు. రాజ్యాంగ బద్ధంగా ఉన్న రిజర్వేషన్ల ప్రకారం..2021 డిసెంబర్‌లో ట్రిపుల్ టెస్ట్‌పై మార్గదర్శకాలు ఉన్నాయంటూ గుర్తు చేశారు. బీసీ జనగణన కోసం డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల మేరకు.. రిజర్వేషన్ల శాతం తేల్చాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఉన్నట్లు పిటిషనర్ తరఫు లాయర్ గుర్తు చేశారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదన్నారు. బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్నారని, ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 2011 జానాభా ఆధారం అంటున్నారని, ఎస్టీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? ఆ లెక్కలు లేవని, ఎస్టీ, ఎస్టీల జనాభా తేలకుండా బీసీ రిజర్వేషన్ల పెంపు ఎలా అంటూ ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందంటూ పిటిషనర్ తరఫు లాయర్ ప్రస్తావించారు. బిసి రిజర్వేషన్ల ఆవశ్యకతను ప్రభుత్వం తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ సింగ్ మన్వి వాదించారు. ఈ క్రమంలో విచారణ అనంతరం నేటి మధ్యాహ్నం 2.15 గంటలకు వాదనలు వింటామని సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీపై స్టే ఇవ్వాలని పిటిషన్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 జారీ చేసిన విషయం తెలిసిందే. దీన్ని సవాల్ చేస్తూ మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్.కృష్ణయ్య, వి.హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నేతలు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతానికి మించరాదన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని చెప్పారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ల సీలింగ్ వర్తించదన్నారు. 42శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదు. బీసీ కుల గణన చేశారు.. కానీ బహిర్గతం చేయలేదు. బీసీ కులగణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్లు అంటున్నారు. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లకు మాత్రం 2011 జనాభా ఆధారమని చెబుతున్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎలా నిర్వహిస్తారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. రాజకీయాలకు అతీతంగా మద్దతు లభించింది. జీవో నంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకెళ్తోంది. ప్రజాసంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. బీసీ ప్రత్యేక కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచొచ్చు. శాసనవ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసనవ్యవస్థదే నిర్ణయం. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారు. నెలలపాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదు. బిల్లును ఆమోదించడం లేదు, తిరస్కరించడం లేదు, తిప్పిపంపడం లేదు. తమిళనాడులో ఒక బిల్లు ఏళ్లతరబడి గవర్నర్ వద్దే ఉంది.

# జూబ్లీహిల్ ఎన్నికల్లో కలసికట్టుగా కృషి

మొదటిపేజీ తరువాయి

సమావేశం నిర్వహించారు. మాగంటి సునీత, దివంగత మాగంటి గోపీనాథ్ సోదరుడు వజ్రనాథ్ తదితర పార్టీ నేతలు హాజరయ్యారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలి. ఎవరికి వారు తమకు అప్పగించిన డివిజన్లలో పూర్తిస్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాలి. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు నిర్వ హించాలి. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలి. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలిస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి చెక్ పడుతుందని పేర్కొన్నారు. ప్రచారం చివరి దశలో రోడ్ షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ అధినేత కేసీఆర్ కూడా ప్రచారానికి రావాలని కొందరు నేతలు ప్రతిపాదించి నట్లు సమాచారం. అయితే దీనిపై తదుపరి ఆలోచన చేస్తామని అన్నారు. అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు.

# బస్ ఛార్జీల పెంపునకు నిరసన

మొదటిపేజీ తరువాయి

అదనపు ఛార్జీలు వసూలు చేస్తోంది.మెట్రో డీలక్స్,ఈ-మెట్రో ఏసీ సర్వీసుల్లో మొదటి స్టేజీకి రూ.5, రెండో స్టేజీనుంచి రూ.10 అదనపు ఛార్జీలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో పెంచిన బస్సు ఛార్జీలు తగ్గించాలనిడిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి

మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు అని ప్రశాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. పథకాల అమలుతక్కువ? ప్రచారంఎక్కువ అన్న రీతిలో కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది. ఆనాడు ఎన్నికల్లో అనేక హామీలుఇచ్చి వాటిని అమలు చేస్తాం అంటూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా గ్యారంటీ కార్డులు ఇచ్చి మోసం చేసిందో ప్రజలకు వివరిస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తే ఆ ఓట్లుమురిగిపోతాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి రెండు కలిసి పనిచేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని ప్రజల పక్షాన నిలదీసి కోట్లాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.ప్రజలకు కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని, వివరిస్తూ అవగాహనా కల్పించాలి అని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కార్యకర్తలకు దిశానిర్దేశర చేసారు.

# ఆర్టీసిని విధ్వంసం చేసిన వారి మొసలి కన్నీరు

మొదటిపేజీ తరువాయి

గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేస్తే మాజీ సీఎం కేసీఆర్ కనీసం పట్టించుకోలేదని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం గాంధీ భవన్‌లో మాట్లాడారు.. ఆర్టీసీపై బీఆర్ఎస్ నేతలు రాజకీయం చేస్తున్నారని పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఆర్టీసీలో అనేక సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సంరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ బకాయిలను తాము కడుతున్నామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం గుడిని, గుడి లింగాన్ని మింగినట్టు ఆర్టీసీని పూర్తిగా ధ్వంసం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం కొంత ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా కార్యాచరణ తీసుకుంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం సిటీ బస్సుల్లో పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. రేపు(గురువారం) బీఆర్ఎస్ పార్టీ ఛలో బస్ భవన్‌కు పిలుపునిచ్చింది.

# జాతీయ భద్రతలో రాజీపడ్డ కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఏ దేశం ఒత్తిడి తెచ్చిందో వెల్లడించాలని కాంగ్రెస్‌ను డిమాండ్ చేశారు. ఈ నిర్ణయం కారణంగా భారత్ తీవ్రంగా నష్టపోయిందని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ బలహీనత ఉగ్రవాదుల్ని బలపరిచిందని, ప్రాణాలను త్యాగం చేయడం ద్వారా దేశం పదే పదే ఉగ్రవాదానికి మూల్యం చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. ఉగ్రదాడి అనంతరం సైనిక చర్యను అడ్డుకుంటూ ఆనాడు నిర్ణయం తీసుకున్నదెవరో చెప్పాలని కాంగ్రెస్‌ను నిలదీశారు. దేశంలో అత్యంత శక్తివంతమైన నగరాల్లో ముంబై ఒకటి కావడంతోనే ఉగ్రవాదులు దానిపై దాడి చేశారన్నారు. నాటి నిర్ణయం ఎవరు తీసుకున్నారో కాంగ్రెస్ చెప్పాలని, దేశ ప్రజలకు ఈ విషయం తెలియాలని అన్నారు. కాంగ్రెస్ చూపించిన బలహీనతే ఉగ్రవాదులకు బలంగా మారిందన్నారు. జాతీయ భద్రత విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడిందని ఆక్షేపించారు. తమ ప్రభుత్వానికి దేశం, దేశ పౌరుల భద్రతే అత్యంత ముఖ్యమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టామని గుర్తు చేశారు. ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందనడానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు.మన దేశ భద్రత, పౌరుల భద్రత కన్నా మరేది ముఖ్యం కాదని మోడీ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ ప్రస్తావిస్తూ, నేటి భారతదేశం తన శత్రువులను వారి ఇళ్లలోకే వెళ్లి హతమారుస్తోందని ప్రధాని అన్నారు. నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ 'వికసిత్ భారత్'ను ప్రతిబింబించే ప్రాజెక్ట్ అని ప్రధాని అన్నారు. కొత్త విమానాశ్రయం ద్వారా మహారాష్ట్రలోని రైతుల ఉత్పత్తులు మిడిల్ ఈస్ట్, యూరప్ మార్కెట్లతో అనుసంధానించబడుతాయని చెప్పారు.

# మా ఓపికను పరీక్షించవద్దు

మొదటిపేజీ తరువాయి

చెప్పా రు. జీఓ పై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు పెంచు కునే అవకాశం ప్రభుత్వానికి ఉందని చెప్పారు. పిటిషనర్ లాయర్లు ఇన్నిగంటలు వాదనలు వినిపిస్తే.. మాకు అవకాశం వస్తుందా.. అంటూ ప్రశ్నించారు. కులగణన లెక్కలు ఫోర్జరీ అనుకుంటున్నారా.. వాస్తవాలు తెలియకుండా పిటిషనర్లు ఎలా మాట్లాడుతారని అన్నారు. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టులో బుధవారం కీలక విచారణ సాగింది. బీసీల్లో వర్గాల వారీగా రిజర్వేషన్ల కేటాయింపు జరగలేదని పలు పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో, విచారణ వాడివేడిగా కొనసాగింది. ఈ సందర్భంగా పిటిషనర్ల తరఫున లాయర్ సుదర్శన్ వాదనలు వినిపించారు. అయితే, నిరంతరం అదే అంశాలను పునరావృతం చేస్తూ కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని హైకోర్టు హెచ్చరించింది. ఇది చివరి విచారణ కాదు. అన్ని అంశాలను ఒకేసారి ప్రస్తావించవద్దు. మా ఓపికను పరీక్షించకండని కోర్టు స్పష్టం చేసింది.

# రెండు దగ్గుమందులపై నిషేధం

మొదటిపేజీ తరువాయి

దీనిపై దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 'కోల్డ్ రిఫ్'ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు ఔషధ నియంత్రణ విభాగం డీసీఏ ప్రకటించింది. చిన్నారులలో తీవ్రమైన రోగాల్ని, మరణాలను కలిగిస్తున్న ప్రమాదకర దగ్గు మందులను రాష్ట్ర ప్రభుత్వం నిషేధిస్తూ చర్య తీసుకుంది. రీలైఫ్, రెస్పిఫ్రెష్-టీఆర్ అనే రెండు సిరప్‌లను విక్రయించరాదు అని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం పిల్లల భద్రతను ముఖ్యంగా పరిగణించి తీసుకోవడం విశేషం. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కోల్డ్‌రిఫ్ సిరప్ కారణంగా 16 చిన్నారుల మరణాలు చోటు చేసుకున్న ఘటనల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా ఎడపెడా పిల్లలకు దగ్గు, జలుబు సిరప్‌లు ఇవ్వకూడదని అధికారిక సూచనలు కూడా జారీ అయ్యాయి.

# కాంగ్రెస్ మోసపూరిత పాలనలో విసిగి పోయిన ప్రజలు

### - హామిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
### - కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారు
### - రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్




గోదావరిఖని (ఆకాంక్ష) : కాంగ్రెస్ పార్టీ పాలన అంటేనే మోసం అని, ఎన్నికల సమయంలో ఇచ్చిన అడ్డగోలు హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మండిపడ్డారు. అంతర్గాం మండలం అకేనపల్లి, విస్సంపేట, పోట్యాల, మద్దిర్యాల గ్రామాల్లో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలను నమ్మబలికి 'అభయహస్తం' కార్డులు ఇల్లింటికీ పంపిణీ చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల సమయం లో దొంగ హామీలు ఇవ్వడం, అధికారం లోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోవడం కాంగ్రెస్‌కు సహజమైపోయిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 22 నెలలు గడిచినా ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదని దుయ్యబట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్‌లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాలు ఏవీ అమలు కాలేదని అన్నారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, ఐదు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు వాటి గురించి ఒక్క మాట కూడా చెప్పడం లేదన్నారు. 'రాజీవ్ యువకిరణాల' పేరుతో నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఈ కార్డులను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు కాంగ్రెస్ మోసాలను గుర్తుచేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే, ప్రజలు బాకీ కార్డులు చూపించి నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనకు విసిగిపోయిన ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ హరి, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కొల సంతోష్ గౌడ్, సందేల దివ్య, మల్లయ్య, నారాయణదాసు, మారుతి, బండారి ప్రవీణ్, మెండె రమేష్, రమణయ్య, ముదాం తిరుపతి, గాలెంకి ప్రసాద్, తోడిశెట్టి సాగర్, బొండ్ల అశోక్, రాజేష్, నాలకుంట అంజీ, బరుపాటి లింగయ్య, రాజిరెడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి

### - మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య



గోదావరిఖని,అక్టోబర్ 8(ఆకాంక్ష) : భారత దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ గవాయి పైన జరిగిన దాడిని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తీవ్రంగా ఖండించింది. సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దళిత రత్న అవార్డు గ్రహీత కనుకుంట్ల సమ్మయ్య మాదిగ ఈ సందర్భంగా ఒక్క ప్రకటనలో మాట్లాడుతూ... దేశ సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తిపై షూ విసరడం దుర్మార్గమైన, హేయమైన చర్య అని తెలిపారు. జస్టిస్ గవాయి దళిత సమాజం నుండి వచ్చి, ఉన్నతమైన విద్యతో దశాబ్దాలుగా న్యాయరంగంలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికి అద్భుతమైన సేవలు అందించిన వ్యక్తి అని చెప్పారు. హైకోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు ఆయన అనేక ముఖ్యమైన తీర్పులతో భారత రాజ్యాంగ విలువలను కాపాడారని గుర్తు చేశారు. ఇటువంటి మహనీయుడిపై రాజేష్ కిషోర్ అనే న్యాయవాది చేసిన దాడి క్షమించరానిదని, ఆ వ్యక్తిపై దేశద్రోహం కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని సమ్మయ్య మాదిగ డిమాండ్ చేశారు. అదే విధంగా తెలంగాణ మైనార్టీ శాఖ మంత్రిపై మాదిగ జాతిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ వెంటనే ప్రజల ముందుకు వచ్చి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కూడా ఆయన కోరారు. మాదిగ జాతి గౌరవాన్ని అవమానించే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం. మంత్రిగా ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని హెచ్చరించారు. న్యాయ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం. చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించకపోతే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరుగుతాయని అన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు అద్దం పట్టే న్యాయవ్యవస్థపై దాడి చేయడం అంటే రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా తీసుకొని దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కాంట్రాక్ట్ కార్మికుల లాభాల వాటా ఆలస్యం

### - సింగరేణి యాజమాన్యంపై టీయూసీఐ యూనియన్ ఆగ్రహం




గోదావరిఖని,అక్టోబర్ 8 (ఆకాంక్ష) : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లింపులో ఆలస్యం చేయడంపై ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టీయూసీఐ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఆధ్వర్యంలో ఆర్జీ-1,సీఎస్ పీ రైల్వే సైడింగ్ విభాగం పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తోకల రమేష్ మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మికులు అంటే సింగరేణి యాజమాన్యం ఎంత నిర్లక్ష్యంగా చూస్తుందో ఇప్పుడు స్పష్టమవుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ఆర్భాటంగా ప్రకటించిన రూ.5500 లాభాల వాటా నేటికీ కాంట్రాక్టు కార్మికులకు అందలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 30వ తేదీన పర్మినెంట్ కార్మికులకు రూ.800 కోట్ల లాభాల వాటాను చెల్లించి, కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కేవలం రూ.15 కోట్ల వరకు మాత్రమే కేటాయించడం యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని రమేష్ విమర్శించారు. దసరా పండుగ సందర్భంలో రావలసిన లాభాల వాటా ఇప్పటికీ అందకపోవడం డివిజన్ స్థాయి అధికారుల పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. కాంట్రాక్టు కార్మికుల శ్రమకు గౌరవం ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించిన రూ.5500 బోనస్‌ను ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి తక్షణమే చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో యూనియన్ నేతలు, కార్మిక ప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణ్ నగర్ లో నాణ్యత లోపంతో రోడ్లు నిర్మించిన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టాలి

### - నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి...
### - జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్



గోదావరిఖని (ఆకాంక్ష) : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ఏరియాలో రోడ్ల వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టి స్థానిక కాంట్రాక్టర్లను కాదని హైదరాబాద్ కు చెందిన సుధాకర్ ఇన్ఫ్రా కంపెనీకి రోడ్డు నిర్మాణ బాధ్యతలు కేటాయించడం జరిగిందని సదురు కంపెనీ రోడ్లు నిర్మించిన రెండు నెలల్లోనే నాణ్యత లోపం వల్ల రోడ్లపై పూర్తిగా కంకర తేలిపోయి కనబడుతుందని ఇంతటి నాణ్యత లోపంతో నిర్లక్ష్యంగా రోడ్లను నిర్మించిన కాంట్రాక్టర్ పై చీటింగ్ కేసు నమోదు చేయడంతో పాటు వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కాపూర్ సూర్య డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నిధుల నుండి సుమారు రెండు కోట్ల రూపాయల పనులు ఈ కంపెనీకి కేటాయిస్తే దురాశ కు పోయి నాణ్యత లోపంతో నిర్మించడం సరైన పద్ధతి కాదని మండిపడ్డారు.

కార్పోరేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్, క్వాలిటీ కంట్రోల్ రిపోర్టు చెక్ చేయడంతో పాటు ప్రత్యక్షంగా ఈ రోడ్లను సందర్శించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడంతో పాటు వెంటనే బిల్లులు చెల్లించకుండా నిలిపివేయాలని వారు కోరారు. రోడ్ల నిర్మాణ సమయంలో పర్యవేక్షించాల్సిన మున్సిపల్ ఇంజనీ రింగ్ అధికారులు గాడిద పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు? కార్పొరేషన్ ప్రాంతంలో అనేక మంది కాంట్రాక్టర్లు ఉన్నప్పటికీ స్థానిక కాంట్రాక్టర్లను కాదని బయటి కాంట్రాక్టర్ కు పనులు అప్పజెప్పితే రోడ్లను అస్తవ్యస్తంగా నిర్మాణం చేయడం దుర్మార్గమైన చర్య అని దీనిపైన ఎమ్మెల్యే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. వెంటనే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు.

# మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పూసల సంఘం నాయకులు



మంథని (ఆకాంక్ష) : మంథని పూసల సంఘం భవన నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు కేటాయించిన సందర్భంగా ఆ సంఘం నాయకుల ఆధ్వర్యంలో స్థానిక మంథని అంబేద్కర్ చౌరస్తాలో ఐటి మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత ఒక శ్రీధర్ బాబుకి దక్కుతుందన్నారు. సంఘం భవనానికి నిధులు కేటాయించిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూసల సంఘం తాజా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పొదిల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముద్రకోలా తిరుపతి, ఉపాధ్యక్షులు పట్టం తిరుపతి, మంథని పూసల సంఘం ప్రధాన కార్యదర్శి కావేటి సమ్మయ్య, కోశాధికారి కావేటి శ్రీనివాస్, కార్యదర్శి చేని రవి, గుంటుపల్లి సతీష్, కావేటి పెద్ద సమ్మయ్య, కావేటి సారయ్య, కావేటి రాంబాబు, ముద్ర కోలా రమేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జస్టిస్ బీఆర్ గవాయ్‌పై దాడి మోడీ పాలనలో న్యాయవ్యవస్థపై దాడికి నిదర్శనం

### - సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్



పెద్దపల్లి,అక్టోబర్ 8(ఆకాంక్ష) : దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోడీ పాలనలో రాజ్యాంగ విలువలు, న్యాయ స్వతంత్రత ప్రజాస్వామ్య పునాదులు క్రమంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జస్టిస్ బీఆర్ గవాయిపై జరిగిన దాడి దేశ న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజు అని వ్యాఖ్యానించారు. ఇది భారత రాజ్యాంగం, లౌకిక ప్రజాస్వామ్యంపై నేరుగా జరిగిన దాడిగా సీపీఐ ఎంఎల్ పార్టీ భావిస్తోందని ఆయన తెలిపారు. ఈ దేశంలో దళితులు అత్యున్నత పదవులు చేపట్టినా, ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం ఆగడం లేదు. జస్టిస్ బీఆర్ గవాయిపై జరిగిన దాడి దీనికి ప్రత్యక్ష ఉదాహరణ. ఇటువంటి దాడులు కేవలం వ్యక్తులపై కాకుండా న్యాయ వ్యవస్థ స్వతంత్రతపై దాడులుగా చూడాలని జూపాక శ్రీనివాస్ అన్నారు. జస్టిస్ బీఆర్ గవాయికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సనాతన ధర్మం పేరుతో జరుగుతున్న అమానవీయ చర్యలను ప్రజలంతా గమనించి, పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించడం ప్రతి పౌరుని బాధ్యత. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడటానికి ప్రజలంతా ఐక్యంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

# పాత ఉద్యోగాలు ఇచ్చి,కొత్త ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం

**- రాహుల్ గాంధీ మాటలు నమ్మి నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు**

**- నిరుద్యోగులను మోసం చేస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కులగొడుతారు...**

**- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**








తెలంగాణ బ్యూరో (ఆకాంక్ష) : గ్రూప్%-%1 పరీక్షల్లో చోటు చేసుకున్న అక్రమాలను ఖండిస్తూ, నిరుద్యోగులకు న్యాయం చేయాలనే డిమాండ్‌తో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో గన్‌పార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడుతూ. ప్రభుత్వం నిరుద్యోగుల మనోభావాలను అర్థం చేసుకొని, వెంటనే గ్రూప్%-%1 పరీక్ష రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.గ్రూప్%-%1 అభ్యర్థులకు ధైర్యం ఇవ్వాలనే ఉద్దేశంతో మేము గన్‌పార్క్ వద్ద ధర్నా చేపట్టామని తెలంగాణ జాగృతి ఇప్పటికే టీజీపీఎస్సీని ముట్టడి చేసిన కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో కదలిక లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు తమ కుటుంబాలకు బోనస్ ఉద్యోగాలు ఇచ్చుకుంటు బోగస్ నియామకాలు మాత్రం నిరుద్యోగులకు ఇస్తున్నారని విమర్శించారు. అలాగే రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చి నిరుద్యోగుల కాళ్లు పట్టుకొని ఓట్లు అడిగి ఎన్నికల తర్వాత వారినే మోసం చేశారని అన్నారు. ఇప్పటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. పాత నియామకాలను చూపిస్తూ కొత్త ఉద్యోగాలు ఇచ్చామంటూ గొప్పలు చెప్పుకుంటుంది ఈ ప్రభుత్వం అని మండిపడ్డారు.గ్రూప్%-%1 పరీక్షల్లో జరిగిన తప్పిదాలను ప్రస్తావిస్తూ గ్రూప్%-%1 పరీక్షను తప్పుగా నిర్వహించారు. పరీక్ష రద్దు అయ్యే వరకు ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. తెలంగాణలో ఉన్న మేధావులు మౌనం వీడాలని గ్రూప్%-%1 అంశంపై హరగోపాల్ సార్ మాట్లాడాలని అవసరమైతే నేనే ఆయన్ని కలుస్తానని కవిత స్పష్టం చేశారు.ఇక నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పుబడుతూ రాహుల్ గాంధీ మాటలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన నిరుద్యోగులనే ఇప్పుడు మోసం చేస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కూలదోసే రోజు దూరంలో లేదని ఆమె అన్నారు. త్వరలోనే రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి, ఉద్యమాన్ని మరింత బలపరుస్తామని ప్రకటించారు. తక్షణమే గ్రూప్ నియామకాలను రద్దు చేసి, తిరిగి మళ్లీ గ్రూప్-1 పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ




రాష్ట్రం ఏర్పడింది నియామకాల కోసం,న్యాయం కోసం. సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పాటించాలని ప్రెసిడెంటల్ ఆర్డర్ ఉల్లంఘిస్తూ ఎనిమిది మంది ఆంధ్రప్రదేశ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చారు. ఈ అంశంపై మేము తీవ్ర ఉద్యమం ప్రారంభిస్తాం అని కవిత హెచ్చరించారు. గన్‌పార్క్ వద్ద జరిగిన ఈ ధర్నాలో జాగృతి సభ్యులు, గ్రూప్%-%1 అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కవిత ప్రసంగానికి నిరుద్యోగులు చప్పట్లతో స్పందించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

# బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు లో కీలక పరిణామాలు..!!




అక్టోబర్ 8 (ఆకాంక్ష న్యూస్): బీసీ రిజర్వేషన్ల అంశం పై హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం గా.. అదే విధంగా అనుకూలంగా దాఖలైన పిటీషన్ల పైన విచారణ జరిగింది. బీసీ బిల్లు అసెంబ్లీలో పాస్ అవ్వటం.. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న అంశం ప్రస్తావనకు వచ్చింది. స్థానిక సంస్థల షెడ్యూల్ సైతం ఈ రిజర్వేషన్లతోనే నిర్వహించేలా సిద్ధం అయినట్లు వివరించిన పిటీషనర్.. రిజర్వేషన్లు 50 శాతం దాటటానికి అవకాశం లేదని వాదనలు వినిపించారు. దీంతో.. హైకోర్టు ఈ వాదనల తరువాత తదుపరి విచారణ కోసం వాయిదా వేసింది. బీసీ రిజర్వేషన్ల అంశం పై హైకోర్టులో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. తొలుత ఈ కేసు లో దాఖలైన పిటీషన్ల పై కోర్టు ప్రారంభమైన వెంటనే విచారణకు స్వీకరించినా... వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. రిజర్వేషన్లపై ప్రస్తుత ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. సుప్రీంకోర్టులో జరిగిన విచారణపైనా హైకోర్టు ధర్మాసనం ఆరా తీసింది. అన్ని పిటిషన్లను కలిపి ఒకేసారి విచారిస్తామని పేర్కొన్న ధర్మాసనం..కాసేపటి క్రితం విచారణకు స్వీకరించింది. కాగా, బీసీ రిజర్వేషన్లపై 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇంప్లీడ్ పిటీషన్ల పైన ముందుగా వాదనలు జరిగాయి. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల అయిన అంశాన్ని న్యాయ వాదులు కోర్టుకు వివరించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవోను కోర్టుకు నివేదించారు. షెడ్యూల్ విడుదల అయినా.. రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదనే సుప్రీం ఆదేశాలను పిటీషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పాసయిందా అంటూ కోర్టు విచారణ సమయంలో ప్రశ్నించింది. అసెంబ్లీలో పాస్ అయిందని.. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని ప్రభుత్వ తరపు న్యాయవాదులు సమాధానం ఇచ్చారు. రాష్ట్రపతి ఆమోదం అవసరమా అంటూ కోర్టు ప్రశ్నించింది. రిజర్వేషన్లపై నిర్ణయాధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని ప్రభుత్వ తరపు న్యాయవాదులు పేర్కొన్నారు.అయితే సుప్రీం మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ల పెంపు నిర్ణయం జరగలేదని పిటీషన్ తరపు లాయర్ వాదించారు. ట్రిపుల్ టెస్ట్ గురించి ప్రధానంగా తన వాదనల్లో ప్రస్తావించారు. ఈ వాదనల తరువాత హైకోర్టు తదుపరి విచారణ కోసం మధ్యాహ్నం కు వాయిదా వేసింది. దీంతో.. హైకోర్టు తీసుకునే నిర్ణయం మేరకు రిజర్వేషన్లు.. స్థానిక సంస్థల నిర్వహణ అంశం పైన స్పష్టత రానుంది.

# ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ కు జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ అభినందనలు

జనగాం జిల్లా కేంద్రంలో అక్టోబర్ 08 (ఆకాంక్ష న్యూస్): అశేష ప్రేక్షధారణ చూరగోని... ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రైమ్9 న్యూస్ ఛానల్ కు జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ అభినందనలు తెలియజేశారు.

ప్రజల అపూర్వ ఆధారణతో ప్రైమ్ 9 న్యూస్ 3 మిలియన్ సబ్ స్క్రైబ్ పూర్తి చేసుకున్న సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ కార్యాలయంలో అయన కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ... ప్రైమ్ 9 న్యూస్ యాజమాన్యానికి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. వాస్తావాలను ప్రజల ముందుంచడంలో ముందడుగు వేయాలని... నిజాలను నిర్భయంగా విలువలతో కూడిన వార్తలను ప్రసారం చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మీడియా తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం అమ్మకాలు జరిగాయనే ఆరోపణలపై నిజానిజాలు

**- నిగ్గు తేల్చి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి.**

**- పట్టణ వైసిపి అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్**




కంచికచర్ల,(ఆకాంక్ష న్యూస్) అక్టోబర్ 08 :కంచికచర్ల ఎక్సైజ్ శాఖ పరిధిలో కల్తీ మద్యం అమ్మకాలు జరిగాయనే ఆరోపణలపై నిజానిజాలు నిగ్గు తేల్చి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పట్టణ వైసిపి అధ్యక్షుడు, గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కంచికచర్ల ప్రాతంలో వెలుగులోకి వస్తున్న కల్తీ మద్యం అమ్మకాలు పై మీడియా కు ప్రకటన విడుదల చేశారు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వెలుగు చూసిన కల్తీ మద్యం వ్యాపారం, కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు మద్యం షాపులు నుండి బెల్ట్ షాపులకు కల్తీ మద్యం అమ్మకాలు జరిగిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ సిబ్బంది, వారి బినామీల పేరుతో మద్యం షాపు నిర్వహిస్తున్న విషయం ప్రజలందరికీ తెలుసన్నారు. కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల మద్యం షాపులు సిండికేట్ లో సూపర్ వైజర్ గా పనిచేస్తున్న వ్యక్తి అధికార పార్టీ నాయకులు అనుచరుడే అన్నారు. సిండికేట్ సూపర్వైజర్ తో పాటు, ఎక్సైజ్ శాఖ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగి కలిసి ఇబ్రహీంపట్నం లో గల నకిలీ మద్యం గోడౌన్ నుండి ఈ ప్రాంతంలో 3 మద్యం షాపులకు నకిలీ మద్యం సరఫరా చేశారని ఆరోపించారు. కంచికచర్ల, కీసర, జుజ్జూరు లో గల మద్యం షాపులు నుండి ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాలు జరిపి లక్షలాది రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. ఈ కల్తీ మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన అక్రమ ఆదాయాన్ని అధికార పార్టీ నాయకులు, ఎక్సైజ్ సిబ్బంది పంచుకున్నారని ఆరోపించారు. కల్తీ మద్యం వ్యాపారం లో ఏ 1, గా ఉన్న జనార్దన్ కంచికచర్ల లో ఓ మద్యం షాపులో ఓ బినామీ వాటాదారుడు కాదా అని ప్రశ్నించారు. ఇటీవల కంచికచర్ల మండలం గని ఆత్కూరు లో బెల్ట్ షాపు పై దాడి చేసిన ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ ని సిండికేట్ నిర్వహిస్తున్న వ్యక్తి మద్యం సేవించి అర్ధరాత్రి సమయంలో ఫోన్ చేసి దూషించిన సంఘటన నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కంచికచర్ల లో కల్తీ మద్యం అమ్మకాలు పై ఉన్నతాధికారులు విచారణ జరిపి సంబంధించిన షాపుల లైసెన్స్ రద్దు చేసి, నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఈ అక్రమాలపై వైసిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు.

# ఈనెల 12న స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన

**- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పోలవరం ఈఈ శ్రీనివాసులు**



జగ్గంపేట అక్టోబర్ 8:(ఆకాంక్ష న్యూస్): జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మూడు కోట్ల 49 లక్షల రూపాయలతో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం శంకుస్థాపన మహోత్సవం అక్టోబర్ 12వ తేదీ భారీ మధ్య తరహా, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరుగుతుందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. బుధవారం మామిడాడలో శంకుస్థాపన చేసే ప్రాంతాన్ని పోలవరం ఈ ఈ శ్రీనివాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక, మామిడాడ, నరేంద్ర పట్నం, కాండ్రేగుల, గొల్లలగుంట, మర్రిపాక గ్రామాలకు సంబంధించిన 3500 ఎకరాల ఆయికట్టుకు సాగునీరు అందించేందుకు ఈ నీటి పారుదల పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారని అక్టోబర్ 12వ తేదీ మంత్రి నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేసి ఈ ప్రాంత రైతులతో సభ నిర్వహిస్తామని అన్నారు. ఎస్వీఎస్ అప్పలరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టిడిపి యువనేత పాలచర్ల నాగేంద్ర చౌదరి, పోలవరం డి ఈ ప్రసాదరావు, పోలవరం ఏఈ సంతోష్, బోదిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, వేగి రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, బొడ్డేటి సుమన్, వేగి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# తాడికొండ నియోజకవర్గంలో వైసీపీ పదవుల కోలాహలం

**- ఉత్సాహముతో ముందుకు కదులుతున్న యువత**



తాడికొండ,(ఆకాంక్ష న్యూస్): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు , వైసీపీ అధినేత ,శ్రీ వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాడికొండ వైసీపీ సమన్వయకర్త డైమండ్ బాబు ఆధ్వర్యంలోతాడికొండ నియోజకవర్గంలో పదవుల కోలాహలం నెలకొంది. కొన్నిరోజుల క్రితం రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీ , నియోజకవర్గ కమిటీ మరియు మండల కమిటీల పదవులు పూర్తి చేసారు.ప్రస్తుతం వై.ఎస్ జగన్ నియోజకవర్గానికి 8000 మందితో ఒక సైన్యాన్ని తయారు చేయాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయంలో భాగంగా ప్రస్తుతం గ్రామ కమిటీలను నియమించే ప్రక్రియలో నిమగ్నమై ఉన్నారు. ఈ గ్రామ కమిటీలు అన్ని కూడా నవంబర్ 20వ తారీకు లోపు వైసీపీ కేంద్ర కార్యాలయానికి పంపించడం జరుగుతుంది.సమన్వయకర్త డైమండ్ బాబు ఈ పదవుల విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా , పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి పదవులను అలంకరించడం జరుగుతుంది.ఈ పదవులు పొందిన వారందరూ కూడా డైమండ్ బాబు ఆధ్వర్యంలో తాడికొండ నియోజకవర్గంలో అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు వెళ్తామని , ముక్తకంఠముతో యువత ముందడుగులో ఉంటున్నారు, 2029 లో డైమండ్ బాబు ని ఎమ్మెల్యాని చేసి ,తాడికొండ నియోజకవర్గాన్ని జగన్ కి 2029 లో గిఫ్ట్ గా ఇస్తామని ముందుకు సాగుతున్నారు...!!



# ముంబైలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం

## - అత్యాధునిక ఎయిర్‌పోర్టుకు ప్రధాని ప్రారంభం - రూ.19,650 కోట్లతో అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో నిర్మాణం

(ఆకాంక్ష న్యూస్)

ముంబై, అక్టోబర్ 8 : అత్యాధునిక నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం ఫేజ్-1 అందుబాటులోకి వచ్చింది. దీనిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడిక్కడ ప్రారంభించారు. అదానీ ఎయిర్‌పోర్ట్స్, సిడ్కో మధ్య పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో రూ.19,650 కోట్లతో దీనిని నిర్మించారు. దీని వార్షిక ప్రయాణికుల సామర్థ్యం 9 కోట్లు. హెవీ కార్గో హ్యాండ్లింగ్ కెపాసిటీ 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు ఉండనుంది. ముంబై మెట్రో పాలిటన్ ప్రాంతంలో ఇది రెండో అంతర్జాతీయ విమానాశ్రయం. ఛత్రపతి శివాజీ ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్‌లో రద్దీని దృష్టిలో పెట్టుకుని బహుళ విమానాశ్రయ వ్యవస్థ ద్వారా గ్లోబల్ సిటీస్‌లో ముంబై ప్రతిష్టను మరింత పెంచే లక్ష్యంతో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. కాగా, ముంబై మెట్రో లైన్-3కి చెందిన ఫేజ్ 2బిను కూడా ప్రధానమంత్రి ప్రారంభించారు. అచార్య అత్రే చౌక్ (ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినల్ దగ్గర) నుంచి కఫే పెరేడ్ వరకూ ప్రయాణం సాగించే ఈ నిర్మాణానికి రూ.12,200 కోట్లు ఖర్చు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ముంబై వన్ యాప్‌ను కూడా ప్రారంభించారు. తద్వారా ప్రయాణికుల పలు ప్రయోజనాలు పొందవచ్చు. నైపుణ్యం, ఉపాధి, వ్యవస్థాపకత, ఆవిష్కరణ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో షార్ట్-టర్మ్-ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాంను కూడా ప్రధాని ప్రారంభించారు. దేశంలో అత్యంత రద్దీగా ఉండే ముంబయి ఎయిర్‌పోర్టు పై భారాన్ని తగ్గించేందుకు గాను ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వచ్చింది. సరికొత్త ఆకారంతోపాటు లగ్జరీ సదుపాయాలతో భవిష్యత్తు తరాలకు అనుగుణంగా దీన్ని రూపొందించారు. ముంబయితోపాటు పుణె, కొంకణ్ ప్రాంతాలకు వాణిజ్య, పర్యాటకానికి మరింత ఊతం ఇస్తుందని అశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముంబయి దక్షిణానికి 37 కి.మీ దూరంలో ఉన్న ఉల్వేలో ఈ విమానాశ్రయం నిర్మించారు. పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యంలో ఈ ప్రాజెక్టును చేపట్టారు. రూ.19,650 కోట్లతో ప్రాజెక్టు తొలిదశ పూర్తి చేశారు. ప్రస్తుతం ఒక టెర్మినల్ అందుబాటులోకి రాగా... ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి నాలుగు



టెర్మినళ్లు ఉండనున్నాయి. 1160 హెక్టార్లలో ఈ విమానాశ్రయం విస్తరించి ఉంది. రన్‌వే పొడవు 3700 మీటర్లు. ఇలాంటివి రెండు రన్‌వేలు ఉన్నాయి. లోటస్ ఆకారంలో ఉన్న ఈ విమానాశ్రయం.. భవిష్యత్తు తరాల ఆలోచనలకు అనుగుణంగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఈ డిజైన్‌కు బ్రిటిష్ అర్కిటెక్చరల్ సంస్థ జహా హదీద్ రూపకల్పన చేసింది. ప్రారంభంలో ఏటా 2 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించనుండగా.. ప్రాజెక్టు మొత్తం పూర్తయితే ఏడాదికి 9 కోట్ల మంది ప్రయాణికులకు సేవలందించే సామర్థ్యం ఉంటుందని అంచనా. ప్రస్తుత వార్షిక కార్గో సామర్థ్యం 0.5 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా.. రానున్న రోజుల్లో 3.25 మిలియన్ మెట్రిక్ టన్నులు కార్గో సేవలు అందించేలా నిర్మిస్తున్నారు. ప్రముఖుల కోసం లాంజ్‌లు, చిన్నారుల కోసం ప్రత్యేక జోన్లు, డిజిటల్ తెరలు, ప్రయాణికుల స్వల్పకాలిక విడిది కోసం ఎయిర్‌పోర్టులోపల ఓ హోటల్ తదితర సదుపాయాలు ఉన్నాయి. ప్రారంభ కార్యక్రమంలో సిఎం ఫడ్నవీస్, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

## - బాకీ కార్డులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్
## - ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపు

(ఆకాంక్ష న్యూస్)

హన్మకొండ, అక్టోబర్ 8 : రాష్ట్రంలోని ఆటో కార్మికులకు అండగా ఉంటామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ భరోసా ఇచ్చారు. ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ నాయకులను ఎక్కడ కనపడితే అక్కడ నిలదీయాలి అని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా తయారు చేసిన కాంగ్రెస్ బాకీ కార్డులను మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆటో డ్రైవర్లకు అందజేశారు. హనుమకొండలోని కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఈ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ బాకీ కార్డుతో పాటు, ఆటో కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలుకు నోచుకోకపోవడంతో కాంగ్రెస్ ఆటో అన్నలకు బాకీ కార్డును ప్రత్యేకంగా తయారు చేసి ఈ రోజు ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సుతో ఆటో కార్మికుల పొట్టకొట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలతో గద్దెనెక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. కేసీఆర్ 14 ఏళ్ల పాటు తెలంగాణ అంతట తిరిగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని తెలంగాణను సాధించి పదేళ్లపాటు సంక్షేమం, అభివృద్ధితో కూడిన పాలన అందించారని, దేశం మొత్తం కూడా తెలంగాణ వైపు చూసిందని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా విద్యా,ఉద్యోగ, ఉపాధి రంగాలలో ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలతో ఎన్నికల



సమయంలో క్యారెంటీ కార్డు అని, ఆరు గ్యారెంటీలు అని, 420 హామీలతో పేరుతో గద్దెనెక్కినదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి? ఏ వర్గం ప్రజలను కూడా న్యాయం చేయలేదని అన్నారు. ఏ వర్గాలకైతే కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందో ఆ వర్గం ప్రజలు తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని అడిగితే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అనేక కేసులు పెడుతూ చిత్రహింసలకు గురి చేస్తుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు కేసులు కొత్త కాదని, కేసులకు భయపడేది లేదన్నారు. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ, కాంగ్రెస్ పార్టీతో ములాఖత్ అయి రాష్టాన్ని అన్ని రంగాలలో దెబ్బతీస్తుందన్నారు. గ్యారెంటీలలో ఆటో కార్మికులకు నెలకు రూ.1000, వితంతువులకు రూ. 2500, వికలాంగులకు రూ.6000, విద్యార్థులకు స్కూటీలు ఇస్తానని మభ్యపెట్టి, ప్రభుత్వం వాటిని 22 నెలలు అయినా అమలు చేయలేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల బతుకులను చిందర వందర చేసిందని అన్నారు. అనేక మంది ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని, దానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని అన్నారు. పాలన అంతా కూడా రివర్స్ గేర్‌లో జరుగుతుందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఆటో కార్మికుని కాపాడుకుంటారని అన్నారు. కేసులకు భయపడేది లేదని కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే అన్ని హామీలు నెరవేర్చాలని దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు.

# దగ్గు సిరప్‌ల మరణ మృదంగం

## - మధ్యప్రదేశ్‌లో మరో ముగ్గురు చిన్నారుల మృతి


(ఆకాంక్ష న్యూస్)




భోపాల్, అక్టోబర్ 8 :మధ్యప్రదేశ్‌లో దగ్గు సిరప్ మరణాలు కొనసాగుతూనే ఉన్నాయి. 24 గంటల్లో మరో ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటి వరకు మధ్యప్రదేశ్‌లో కాఫ్ సిరప్ మరణాలు 20కి చేరాయి. చింద్వారాలో 17 మంది, పంధుర్నాలో ఒకరు, బేతుల్‌లో ఇద్దరు చనిపోయారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఐదుగురు పిల్లలు ఇప్పటికీ ప్రాణాప్రాయస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ కేసులో దగ్గుమందు సిరప్ కంపెనీ యజమానిని అరెస్టు చేయనున్నారు. ఆయనను పట్టుకునేందుకు రెండు బృందాలు చెన్నై, కాంచిపురం చేరుకున్నాయి. దురదృష్టకర ఘటనలో 20 మంది పిల్లల ప్రాణాలు కోల్పోయారని మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, ఆరోగ్య మంత్రి రాజేంద్ర శుక్లా పేర్కొన్నారు.నాలుగు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న ఉన్న పిల్లలకు దగ్గు సిరప్ ఇవ్వకుండా భారత ప్రభుత్వం, ఐసీఎంఆర్‌సీ అడ్వైజరీని పాటించాలని శుక్లా కోరారు. శుక్లా నిన్న నాగ్‌పూర్‌ను సందర్శించారు. ఐదుగురు పిల్లలు ఆసుపత్రిలో ఉన్నారని.. వారి కుటుంబాలను కలుసుకున్నట్లు చెప్పారు. పిల్లలను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. డాక్టర్ ప్రవీణ్ సోనితో సహా కొంతమంది ప్రైవేట్ వైద్యులు పిల్లలకు కోల్డ్రిఫ్ సిరప్ సిఫారసు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సిరప్ ఇచ్చిన కొద్ది గంటల్లోనే పిల్లల్లో కిడ్నీలు దెబ్బతినడం ప్రారంభించాయి. వారి పరిస్థితి క్షీణించి చనిపోయారు. సిరప్‌లో విషపూరిత రసాయనాలు ఉన్నాయని, అవి శరీరంలోకి ప్రవేశించిన తర్వాత కిడ్నీలను దెబ్బతీస్తున్నాయని వైద్య పరీక్షల్లో తేలింది. అందుకే చాలా మంది పిల్లలు కిడ్నీ వైఫల్యంతో మరణించారని.. మరణాల సంఖ్య పెరగడంతో చింద్వారా జిల్లా యంత్రాంగం చర్యలను ముమ్మరం చేసింది. అదనపు కలెక్టర్ ధీరేంద్ర సింగ్ ఇప్పటివరకు 16 మంది చనిపోయారన్నారు. తీవ్రమైన ఆరోగ్య అత్యవసర పరిస్థితి అని, దీన్ని నివారించేందుకు అన్ని స్థాయిల్లో ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఐదు మెడికల్ స్టోర్లను మూసివేసి, అనుమానిత సిరప్ నమూనాలను ల్యాబ్ పరీక్ష కోసం అధికారులు పంపారు. పిల్లలకు ఎలాంటి దగ్గు సిరప్ ఇవ్వకుండా చూడాలంటూ అవగాహన కల్పిస్తున్నారు. ఇదిలా ఉండగా.. బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.కోటి పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించింది. ఇంతలో దర్యాప్తు పూర్తి పారదర్శకతతో జరుగుతోందని, దోషులను వదిలిపెట్టబోమని బీజేపీ పేర్కొంది.

# 12న పల్స్ పోలియో స్పెషల్ డ్రైవ్

## - ఐదు జిల్లాలను ఎంపిక చేసిన కేంద్రం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్8 : ఈ నెల 12వ తేదీన రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నారు. మన రాష్ట్రంలో పోలియో చివరి కేసు 2007లో నమోదు అయింది. మన దేశంలో 2011లో చివరి కేసు నమోదు అయింది. గత 3 సంవత్సరాలుగా బంగ్లాదేశ్, పాకిస్తాన్ తదితర దేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర వైద్యారోగ్య శాఖ పేర్కొంది. ఈ నేపథ్యంలో.. ఆయా దేశాల నుంచి రాకపోకలు జరుగుతున్న దేశంలోని పలు జిల్లాల్లో పోలియో వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కేంద్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది. ఇందుకోసం దేశవ్యాప్తంగా 290 జిల్లాలను ఎంపిక చేయగా, అందులో మన రాష్ట్రం నుంచి 5 జిల్లాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, హన్మకొండ ఉన్నాయి. ఈ ఐదు జిల్లాలతోపాటు వరంగల్ జిల్లా పరిధిలోని పట్టణ ప్రాంతంలోనూ వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

# స్టాక్ మార్కెట్లో నష్టాలతో యువకుడి ఆత్మహత్య

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : బెట్టింగ్ యాప్‌లతోపాటు స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టి తీవ్ర నష్టాల్ని చవిచూసిన యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. ఓయో రూమ్ అద్దెకు తీసుకొని సూసైడ్ చేసుకున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ లో జరిగింది. కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జై జవాన్ కాలనీకి చెందిన మన్నె నరేందర్ తండ్రి చనిపోగా.. తల్లి జగదాంబతో కలిసి జీవిస్తున్నాడు. నరేందర్ గతంలో ఓ షాపింగ్ మాల్‌లో సేల్స్‌మెన్‌గా పని చేశాడు. స్టాక్‌మార్కెట్‌లో పెట్టుబడి పెట్టి నష్టపోయాడు. షేర్ మార్కెట్ పరుగులు తీసినంతకాలం లాభాలు ఆర్జించాడు. ఆ తర్వాత ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. మరోవైపు బెట్టింగ్ యాప్స్‌లో కూడా పెట్టుబడి పెట్టాడు. లాభాలు ఎక్కువగా వస్తాయని నమ్మాడు. కానీ తీవ్ర నష్టాలు వచ్చాయి. ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపానికి గురై ఈసీఎల్ కమలానగర్ లోని ఆర్ స్క్వేర్ ఓయో రూంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

# హైకోర్టులో ప్రభుత్వం బలమైన వాదనలు

## - కేసు ఖచ్చితంగా గెలుస్తామని మహేశ్ గౌడ్ ధీమా

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 8 : తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ నేటికి వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల షెడ్యాల్ ప్రకారవే నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గురువారం ఉదయం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కేసు కచ్చితంగా గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దాదాపు 90 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో కుల సర్వే జరిగిందని, బీసీల నోటి ముద్దను భాజపా లాగే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీసీల బిల్లుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.



# బుగ్గ రోడ్లు పెద్దపులి సంచారం

(ఆకాంక్ష న్యూస్)

రామగుండం. అక్టోబర్ 8 : బసంత నగర్ రాజీవ్ రహదారి బుగ్గ క్రాస్ అంతర్గాం వెళ్లే రోడ్డు మార్గంలో బుధవారం పెద్దపులి సంచరించడం అదే సమయంలో కారులో వెళ్తున్న వ్యక్తులు చూసి భయాందోళన గురయ్యారు. ఈ మార్గంలో పెద్దపులి సంచారంతో అంతర్గం నుంచి బసంత్ నగర్ అదేవిధంగా గోదావరిఖని రాజీవ్ రహదారిపై ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రయాణికులు అప్రమతంగా వ్యవహరించాలి. కాగా స్థానిక ఫారెస్ట్ శాఖ అధికారులు పెద్దపులి సంచారంపై నిఘా గాలింపు తగిన రక్షణ చర్లపై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బుగ్గ రామస్వామి దేవాలయంకు వెళ్లే ప్రజలు పెద్దపులి సంచారంపై జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది పులి సంచారంపై ఫారెస్ట్ శాఖ వెంటనే స్పందించాలని పలువురు కోరుతున్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

## - పాల్గొన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, అక్టోబర్ 8 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి చెన్నూరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలు, నాయకులతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని నస్పూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం చెన్నూర్ మాజీ శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఎంపీటీసీ, జడ్పీటిసి స్థానాల్లో అభ్యర్థుల ఎంపికను ఆయా పరిధిలోని గ్రామాల వారిగా సమీక్షించి అభ్యర్థుల ఎంపిక చేయనున్నామని తెలియజేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వారికి అవకాశం కల్పిస్తామని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అభ్యర్థుల ఎంపికను ప్రారంభిస్తాము. గ్రామస్థాయిలో ఎలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా అందరూ సమిష్టిగా పనిచేసి పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్ బరిలో దించండి

## - బిజెపిని కోరిన మాధవీలత

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, అక్టోబర్ 8 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల అవ్వడంతో రాష్ట్ర రాజధానిలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రముఖ రాజకీయ పార్టీలు నేతలు జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానంలో ఎవరిని బరిలోకి దించాలా అని చర్చలు చేపడుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ నేత మాధవీలత జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలు సంబంధించి రంగంలోకి దిగారు. బీజేపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు తెలిపారు. ఇందుకోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డా. లక్ష్మణ్ ను కలిసినాట్లు ఆమె తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం ఇవ్వాలని బీజేపీ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేస్తున్నానని.. ఈ ఉప ఎన్నికలు పార్టీకి చాలా ముఖ్యమైనవని అన్నారు. ప్రజలకు బీజేపీ పట్ల నమ్మకం, ప్రేమ, అభిమానం విపరీతంగా ఉందని మాధవీలత తెలిపారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనల వల్ల నష్టం జరిగిందని.. ఇప్పుడు ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. అధిష్ఠానం పరిశీలిస్తున్న అభ్యర్థుల జాబితాలో తన పేరూ ఉందని తెలిసింది. అవకాశం ఇస్తే ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉంటానని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా.. అవకాశం రాకపోయినా, ఒక పోలింగ్ బూత్ బాధ్యతలు ఇచ్చినా సంతోషంగా స్వీకరిస్తాను. గెలుపు కోసం కృషి చేస్తాను.

# ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం హామీ

## - దీపావళి వరకు బంద్ వాయిదా వేసిన విద్యాసంస్థలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 8 : ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ప్రభుత్వం ఇచ్చిన హామీతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసుకుంది. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని సమాఖ్య ప్రతినిధులు కలసి తమ సమస్యలను వివరించారు. అనంతరం వారు సమావేశమై నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం దీపావళి లోపల రూ.300 కోట్ల బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 13వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన సమ్మెను, కళాశాలల బంద్ కార్యక్రమాన్ని అక్టోబర్ 23వ తేదీ వరకు (దీపావళి మరుసటి రోజు వరకు) వాయిదా వేయాలని నిర్ణయించారు. అయితే, దీపావళి నాటికి బకాయిలు విడుదల కాకపోతే.. అక్టోబర్ 23న మళ్లీ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటా మని సమాఖ్య స్పష్టం చేసింది. ఇక, దసరా ముందు విడుదల చేసిన రూ.200 కోట్ల బకాయిల్లో సుమారు 70 మైనారిటీ, జనరల్ కళాశాలలకు ఒక్క రూపాయి కూడా అందలేదని సమాఖ్య పేర్కొంది.

# 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

(ఆకాంక్ష న్యూస్)


మంచిర్యాల, అక్టోబర్ 08 : అక్టోబర్ 9వ తేదీ నుండి చేపట్టనున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్ 9వ తేదీ నుండి చేపటనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార



సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిసి కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న పాఠశాల భవన

పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దిలావర్పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




(ఆకాంక్ష న్యూస్)

నిర్మల్ అక్టోబర్ 08 : ఎన్నికల సమీపిస్తున్న వేళ మండలాలలో గ్రామ స్థాయిలో ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకొని ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా తగిన కార్యచరణను రూపొందించి, అవలంబించారని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ తెలియజేశారు. బుధవారం ఉదయం దిలావర్పూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా పరిశీలించడం జరిగింది. మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బందితో మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం పూర్తి సంసిద్ధంగా ఉండాలని, గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని, గ్రామాలలో జరుగు అసాంఘిక కార్యకలాపాల పట్ల, సామాజిక కార్యకలాపాల పట్ల పూర్తి సమాచారం రాబట్టేలా పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మాణం చేసుకోవాలని సూచించారు. గ్రామాలను సందర్శిస్తూ గ్రామాలలో ప్రజలకు గంజాయి మాదకద్రవ్యాలు సైబర్ క్రైమ్ చైల్డ్ మ్యారేజ్ విమెన్ హరాస్మెంట్ లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్యపరచాలని సూచించారు. విధుల్లో ఉన్న అందరూ సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచిస్తూ వారి విధుల్ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని సూచించారు. ప్రతిరోజు సాయంత్రం సమయంలో వాహనాల తనిఖీ చేస్తూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విధులలో క్రమశిక్షణ సమయపాలన తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఎవరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రతిరోజు రోల్ కాల్ ప్రతి శనివారం పోలీస్ పరేడ్ నిర్వహిస్తూ ఉండాలని సూచించారు.

# చైర్మన్ ఇచ్చిన ఆదేశాలను పట్టించు కోని అధికారులు

## - కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించాలి - టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్

(ఆకాంక్ష న్యూస్)

కోల్ సిటి (గోదావరిఖని), అక్టోబర్ 8 : సింగరేణి సంస్థ ఇచ్చిన ఆదేశాలను డివిజన్ స్థాయి అధికారులు పట్టించు కోవడం లేదని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆర్జీవన్ పర్సనల్ మేనేజర్‌కి బుధవారం వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ఆర్భాటంగా ప్రకటించిన లాభాల వాటా 5500 నేటికీ కాంట్రాక్ట్ కార్మికులకు అందలేదన్నారు. ఆర్జీవన్ సి ఎస్ పి రైల్వే సైడింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే లాభాల వాటా చెల్లించాలని కోరుతూ పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశామన్నారు. కాంట్రాక్టు కార్మికులు అంటే సింగరేణి యాజమాన్యం అత్యంత చులకనగా చూస్తున్న పరిస్థితి ఉన్నదన్నారు. దాదాపు 800 కోట్లకు పైగా లాభాల వాటాను పర్మినెంట్ కార్మికులకు గత నెల 30వ తేదీన చెల్లించి, కాంట్రాక్ట్ కార్మికులకు కేవలం 15 కోట్లకు పైగా ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నదని ఆరోపించారు. దసరా సందర్భంగా వస్తాయనకున్న




లాభాల వాటా నేటికీ అందకపోవడం సింగరేణి యాజమాన్యం డివిజన్ స్థాయి అధికారుల పనితీరుకు అద్దం పడుతున్నదని అయన విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను అవమానపరుస్తుందన్నారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన 5500 బోనస్ చెల్లించాలని అయన డిమాండ్ చేశారు.

# పదవ తరగతి విద్యార్థులు లక్ష్యాలను అధిగమించేలా కష్టపడి చదవాలి

## - జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న



(ఆకాంక్ష న్యూస్)

నిర్మల్ అక్టోబర్ 08 : పదవ తరగతి విద్యార్థులు లక్ష్యాలను అధిగమించేలా కష్టపడి చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న పేర్కొన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆకస్మికంగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశించి తగు సలహాలు, సూచనలు చేసారు. విద్యార్థులు అందరూ ఉన్నత లక్ష్యాలను చేరుకునే లాగా కష్టపడి ఇష్టంగా చదవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి వారం స్లిప్ టెస్టులు నిర్వహించాలని అనంతరం ఉపాధ్యాయులు అందరితో సమావేశం ఏర్పాటు చేసి అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం తరగతులు నిర్వహించాలని, పెరెంట్ టీచర్ మీటింగ్ ను విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించి విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం చేయాలి అన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలును సక్రమంగా నిర్వహించాలి, రాగి జావా అందుబాటులో ఉన్నది కావున వారంలో రెండు రోజులపాటు ప్రత్యేకంగా కేటాయించి అమలు చేయాలి, విద్యార్థులందరూ పౌష్టికంగా ఎదిగేలాగా చూడాలని కోరారు. పాఠశాలకు సంబంధించిన పలు రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. ఫార్మేటివ్ 1 అండ్ 2 స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆర్ అశోక్ వర్మ, మండల తహసిల్దార్ శ్రీలత, మండల అభివృద్ధి అధికారి రాధ, సెక్రెటరీ రాజు వర్మ, పంచాయతీ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సి ఆర్ పి సుధాకర్ పాల్గొన్నారు.

# భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

(ఆకాంక్ష న్యూస్)

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 8 : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి భూభారతి దరఖాస్తుల పరిష్కారం పై డివిజన్ లోని మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి గ్రామసభలలో



అందిన ప్రతి దరఖాస్తును రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

(ఆకాంక్ష న్యూస్)

జగిత్యాల, అక్టోబర్ 08 : సాయి స్వస్థ వెల్ నెస్ సెంటర్ ఆధ్వర్యంలో పుట్టుకతో వచ్చే హృదయ సంబంధ వ్యాధుల నిర్ధారణ శిబిరాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుండెకు సంబంధించిన సమస్యలను 2- డి ఎకో ద్వారా పరీక్షించి చికిత్స అవసరం ఉన్న వారిని సిద్దిపేటలోని శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రిలో చికిత్స అందించనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గుండె ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్నవని, పేద ప్రజలు ఆపరేషన్లు చేయించుకునెంత స్తోమత ఉండదని అన్నారు. ఈ పరిస్థితుల్లో సాయి స్వస్థ వెల్ నెస్ ఆధ్వర్యంలో గుండె సంబంధిత నిర్ధారణ పరీక్షలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సత్య సాయి వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంకు సమీపంలోని కొండపాకలోని వారి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా వైద్య పరీక్షలు,



ఆపరేషన్లు చేయడం జరుగుతుందని వివరించారు. ఇందుకుగాను ఆ సంస్థ నిర్వాహకులను, స్థానిక సాయి స్వాతంత్ర వెల్ నెస్ సెంటర్ బృందాన్ని అభినందిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డా కార్యక్రమంలో కొండపాక ఆసుపత్రి నిర్వహణ ప్రతినిధి శర్మ, ఐఎంఏ జగిత్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు డా. హేమంత్, డా.శ్రీనివాస్ రెడ్డి, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్, జగిత్యాల సాయి స్వస్థత వెల్ నెస్ సెంటర్ ప్రతినిధులు కోటగిరి శ్రీనివాస్, పాల్తెపు భూమేశ్వర్, పాల్గొన్నారు.

# నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



(ఆకాంక్ష న్యూస్)

మంచిర్యాల, అక్టోబర్ 08 : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అక్టోబర్ 9వ తేదీ నుండి చేపటనున్న నామినేషన్ల స్వీకరణ, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో 16 జెడ్పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 9వ తేదీ ఉదయం 10.30 గంటల నుండి 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 12వ తేదీన నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, 13వ తేదీన అప్పీళ్ళ స్వీకరణ, 14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ, 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23వ తేదీన పోలింగ్, నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిసి కెమెరాలు, గోడ గడియారాలు, ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని, నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు, ధ్రువపత్రాలు, ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల తహశీల్దార్ రామచందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



(ఆకాంక్ష న్యూస్)

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 8 : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ లతో కలిసి సందర్శించి కౌంటింగ్ చేపట్టే గదులు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాల కౌంటింగ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జిల్లాలో ఎంపిటిసి, జెడ్పిటిసి స్థానాల ఎన్నికలు 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలలో పూర్తి బందోబస్తుతో భద్రపరచడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా తమ ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలో ప్రతి అంశంపై అవగాహన పొందాలి

## - జిల్లా ఆదనపు కలెక్టర్ దీపక్ తివారి

(ఆకాంక్ష న్యూస్)

కాగజ్‌నగర్, అక్టోబర్ 8 : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణలో ప్రతి అంశంపై అవగాహన పొందాలని జిల్లా ఆదనప కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎన్నికల నిబంధనలకు లోబడి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ ప్రక్రియ, విధులు, బాధ్యతలు, తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో 2 విడతలలో జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు 2 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల ప్రవర్తన




నియమావళి నిబంధనలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. మొదటి విడతలో 8 జెడ్పిటిసి, 71 ఎంపిటిసి. స్థానాలకు, రెండవ విడతలో 7 జెడ్పిటిసి, 56 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

(ఆకాంక్ష న్యూస్)

ఆసిఫాబాద్, అక్టోబర్ 8 : విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం చిర్రకుంట, రింగన్ గూడా గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్., ఎ.ఐ., ఎ.ఎక్స్.ఎల్. కార్యక్రమాల తమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీలో విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞానంపై అందిస్తున్న శిక్షణపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అకడమిక్ ఎక్సలెన్స్ లో కార్యక్రమ పురోగతి, తరగతి గదిలో సాంకేతిక పరిజ్ఞానం



వినియోగాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. లెర్నింగ్ అవుట్‌కమ్స్ పరీక్షకు పలువురు విద్యార్థులను ఎంపిక చేసి, వారి అభ్యసన ఫలితాలను పరీక్షించారు. మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.

# ఆరోగ్యం

## యువతలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులు.. దీనికి ప్రధాన కారణం ఏంటో తెలుసా!



ప్రపంచవ్యాప్తంగా చాలామందిని భయపట్టే ఆరోగ్య సమస్య క్యాన్సర్. ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా లక్షల మంది క్యాన్సర్ తో మరణిస్తున్నారు. మన శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరగడం, వ్యాప్తి చెందడం వల్ల ఇది వస్తుంది. సాధారణంగా ఒక క్రమబద్ధమైన పద్ధతిలో కణాలు పెరుగుతాయి, చనిపోతాయి. కానీ క్యాన్సర్ లో కణాలు అసాధారణంగా పెరుగుతాయి, చనిపోవు. దీని వల్ల కణితి ఏర్పడుతుంది. ఈ కణితులు శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాప్తి చెందగలవు, ఈ ప్రక్రియను మెటాస్టాసిస్ అంటారు. క్యాన్సర్ లో చాలా రకాలు ఉంటాయి. లంగ్ క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ అని చాలా రకాలు ఉంటాయి. అన్ని క్యాన్సర్లలో కేవలం 5-10శాతం మాత్రవే పూర్తిగా వంశపారంపర్యంగా వస్తాయని మిగతావన్నీ పర్యావరణ కారకాల కలయిక వల్ల అభివృద్ధి చెందుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో యువతలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. అయితే చాలా పెద్ద సీరియస్ ఇష్యూ. దీని వెనుక చాలా కారణాలు ఉన్నప్పటికీ యువత అజాగ్రత్త కూడా కొంత ఉంది. ఈ నిర్లక్ష్యం వారి ఆరోగ్యంపై తీవ్రంగా ప్రభావం చూపుతోంది. దీంతో చాలామంది చిన్న వయస్సులోనే క్యాన్సర్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు.

అన్ని క్యాన్సర్లలో సగం కంటే ఎక్కువ నివారించగలవని పరిశోధకులు భావిస్తున్నారు. పొగాకు వాడకం, ఊబకాయం, మద్యపానం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం వంటి కొన్ని జీవనశైలి కారకాలను నివారించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. క్యాన్సర్ రావడానికి ప్రధాన కారణాలు బ్యాడ్ ఆహారపు అలవాట్లు చాలామంది యువతీ యువకుల్లో ప్రాసెస్డ్ ఫుడ్ జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్, స్వీట్ డ్రింక్స్ వినియోగం పెరుగుతోంది. ఈ ఆహారాలు పోషకాలు లేనివి, హానికరమైన రసాయనాలను కలిగి ఉంటాయి. ఈ రసాయనాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ధూమపానం, మద్యం యువతలో ధూమపానం, మద్యం సేవించడం ఫ్యాషన్ గా మారిపోయింది. నేటి యువతలో ఎక్కువ మంది ధూమపానం చేస్తున్నారు. ఈ అలవాట్లు ఊపిరితిత్తులు, నోరు, గొంతు, కాలేయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. ఈ కారణంగా యువతలో క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి.

శారీరక శ్రమ లేకపోవడం నేటి యువత శారీరక శ్రమల్లో పాల్గొనడం తగ్గిపోతోంది. ఎక్కువ సమయం కంప్యూటర్, మొబైల్, టీవీ ముందు గడుపుతున్నారు. శారీరక శ్రమ లేకపోవడం వల్ల స్థూలకాయం పెరుగుతుంది..ఇది క్యాన్సర్ కు ప్రధాన కారణం. ఒత్తిడి యువతలో ఒత్తిడి స్థాయి కూడా పెరుగుతోంది. చదువు, కెరీర్, రిలేషన్ షిప్స్ ఒత్తిడి కారణంగా వారి రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది, ఇది క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఎక్కువ ఒత్తిడి తీసుకోవడం చాలా ప్రమాదకరం. అందుకే అప్పుడప్పుడు ట్రీట్మెంట్ లేదా ఏదైనా ఇష్టమైన పనిని చేస్తూ ఉండాలి. సూర్యుని హానికరమైన కిరణాలు సూర్యుని హానికరమైన కిరణాలు చాలా హానికరం. ఇది మీ చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. యువత సన్‌స్క్రీన్ వాడటం తక్కువ. సూర్యుని హానికరమైన కిరణాలు చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే ఇంటి నుంచి బయటకు వెళ్ళే ముందు సన్‌స్క్రీన్ రాసుకోండి.

## ఎండలో వెళ్ళేటప్పుడు ఈ షర్బత్ తాగి వెళితే వడదెబ్బ తగలదు, చర్మం కూడా నల్లగా మారదు.. ఎలా చేసుకోవాలంటే?



వేసవి ఎండలు మండిపోతున్నాయి. బయటికి వెళ్లాలంటే ఎండ వేడిమికి ప్రజలు తట్టుకోలేకపోతున్నారు. అంత వేడి నుంచి తప్పించుకోవడానికి ప్రజలు చల్ల చల్లని కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, షర్బత్‌లు తాగుతున్నారు. అయితే అందులో ఎక్కువ మొత్తంలో కెమికల్స్ ఉండే అవకాశం ఉండడంతో చాలా మంది వీటిని తినడానికి అవకాశం ఉండడం లేదు. అయితే ఈ ఎండలో వడదెబ్బ తగలకుండా ఉండడానికి, మంచి ఆరోగ్య ప్రయోజనాలు కలగడానికి చందనంతో చేసుకునే షర్బత్ చాలా ముఖ్యం. దీనిని చాలా సులభంగా, అత్యంత రుచికరంగా ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. అయితే ఈ చందనంతో షర్బత్ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

చందనంతో షర్బత్ తయారు చేయడానికి కావలసిన పదార్థాలు: చందనం పొడి - 2 టేబుల్ స్పూన్లు చల్లని నీరు - 2 గ్లాసులు పంచదార లేదా తేనె - రుచికి సరిపడా నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్ ఐస్ క్యూబ్స్ - కొన్ని సబ్జా గింజలు (నానబెట్టినవి) - 1 టేబుల్ స్పూన్ (ఐచ్ఛికం).

తయారీ విధానం: ఒక గిన్నెలో చందనం పొడి, పంచదార లేదా తేనె, నిమ్మరసం, నీరు వేసి బాగా కలపాలి. పంచదార లేదా తేనె పూర్తిగా కరిగే వరకు కలపాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టండి. గ్లాసులలో ఐస్ క్యూబ్స్ వేసి, చందనం షర్బత్ పోయాలి. నానబెట్టిన సబ్జా గింజలు వేసి బాగా కలపండి. చల్లగా వడ్డించండి.

చందనం షర్బత్ వల్ల ఉపయోగాలు: చందనంతో చేసే షర్బత్ తాగడం అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ షర్బత్ వేసవిలో వడదెబ్బ మరియు నిర్జలీకరణం వంటి సమస్యల నుండి మిమ్మల్ని కాపాడుతుంది. వేసవి కాలంలో ఎక్కువగా జరిగే ఉదర సంబంధిత వ్యాధులను నిరోధించడంలో కూడా ఈ చందనం షర్బత్ ఎంతో సహాయపడుతుంది. అయితే, దీని ఆరోగ్య ప్రయోజనాలను మరింత తెలుసుకుందాం.

వడదెబ్బ మరియు నిర్జలీకరణం నుండి రక్షణ వేసవిలో వడదెబ్బ అనేది అత్యంత తీవ్రమైన సమస్య. దీనిని నివారించడానికి చల్లని ఆహారాలు మరియు కూల్ డ్రింక్స్ చాలా ముఖ్యం. చందనం యొక్క శీతలీకర గుణాలు వడదెబ్బను నివారించడంలో సహాయపడతాయి. జీర్ణక్రియ మెరుగుపరచడం చందనం షర్బత్ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఇది ఎసిడిటీ, అజీర్ణం, చర్మ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. శరీరంలో ఆహారం జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. చర్మం మెరుగుపడుతుంది చందనం షర్బత్‌ను తరచుగా తాగడం వల్ల చర్మం మరింత ఆరోగ్యంగా మారుతుంది. వేడి కారణంగా చర్మం మీద వచ్చే దద్దుర్లు, ఉబ్బలు వంటివి తగ్గుతాయి. అలాగే చర్మం మరింత యవ్వనంగా, మృదువుగా తయారవుతుంది. మానసిక ఒత్తిడి తగ్గించడం చందనం షర్బత్ మనసును ప్రశాంతం చేయడంలో సహాయపడుతుంది. ఒత్తిడి, ఆందోళన, మానసిక అలసట తగ్గుతుంది. మానసిక ఒత్తిడి తగ్గించడం వలన మనిషి ఆరోగ్యం కూడా బాగుంటుంది. అలాగే ప్రతిపనిలోనూ మంచి విజయాన్ని నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. యూరినరీ సమస్యలు చందనం షర్బత్ యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్స్ (మూత్రసంచయం సంబంధిత సమస్యలు) తగ్గించడంలో కూడా ఉపశమనం కలిగిస్తుంది. దీని శీతల గుణాలు మూత్రవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి.




## వంకాయతో ఇలా ఎప్పుడైనా ట్రై చేశారా?



వంకాయను సరిగ్గా వాడుకోవాలే కానీ దీంతో బోలెడు వెరైటీలు చేసి ఆస్వాదించవచ్చు. వంకాయను సరైన రీతిలో వండితే దీని టేస్ట్ మరే ఇతర కూరగాయకు ఉండదు. వంకాయ వెరైటీల్లో తందూరి వంకాయ ఒకటి. తందూరి వంకాయ ఒక ప్రసిద్ధ, రుచికరమైన వంటకం. ఇది కాల్చిన వంకాయను వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు, పెరుగుతో కలిపి తయారుచేస్తారు. తందూరి వంకాయ కేవలం రుచికరమైన వంటకమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. తందూరి వంకాయను ఇంట్లోనే ఈజీగా తారుచేయడం ఎలాగో ఇక్కడ చూడండి.

తందూరి వంకాయ తయారీకి కావలసిన పదార్థాలు పెద్ద వంకాయలు - 2 (గుండ్రంగా లేదా పొడవుగా ఉన్నవి) పెరుగు - 1 కప్పు ఉప్పు- తగినంత కొత్తిమీర- కొద్దిగా నూనె - 2 టేబుల్ స్పూన్లు నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్ ధనియాల పొడి - 1 టీ స్పూన్ జీలకర్ర పొడి - 1/2 టీ స్పూన్ పసుపు పొడి - 1/4 టీ స్పూన్ కారం పొడి - 1/2 టీ స్పూన్ గరం మసాలా - 1/4 టీ స్పూన్ చాట్ మసాలా - 1/2 టీ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టేబుల్ స్పూన్

తందూరి వంకాయ తయారీ విధానం -ముందుగా వంకాయలను బాగా కడిగి వాటికి ఆయిల్ రాసి ఒక ఫోర్క్ లేదా కత్తితో అక్కడక్కడా రంధ్రాలు చేయాలి.

-ఇప్పుడు ఓవెన్ ను 200ళీ%జ (400ళీఖీ%) కు ప్రీహీట్ చేయండి. వంకాయలను బేకింగ్ ట్రేలో ఉంచి అవి మెత్తగా మారే వరకు, కొద్దిగా నల్లబడే వరకు 30-40 నిమిషాలు కాల్చండి. మధ్యలో ఒకసారి తిప్పండి. -నేరుగా గ్యాస్ స్టవ్ పై కూడా చేయవచ్చు. గ్యాస్ స్టవ్ మీద వంకాయలను ఉంచి, మంటను మీడియంలో ఉంచండి. వాటిని అన్ని వైపులా తిప్పుతూ నల్లబడి, లోపల మెత్తగా అయ్యే వరకు కాల్చండి. దీనికి 15-20 నిమిషాలు పట్టవచ్చు. -వంకాయలు చల్లారిన తర్వాత వాటిపైన చర్మాన్ని తీసివేయండి. వంకాయ గుజ్జును తీసి ఓ గిన్నెలో వేసి బాగా మెత్తగా మాష్ చేయండి. -తర్వాత ఒక గిన్నెలో పెరుగు, అల్లం వెల్లుల్లి పేస్ట్, నిమ్మరసం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, పసుపు పొడి, కారం పొడి, గరం మసాలా, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపండి. -తయారుచేసిన మసాలాను వంకాయ గుజ్జులో వేసి బాగా కలపండి. మసాలా వంకాయ గుజ్జుకు బాగా పట్టేలా కలపాలి. -ఒక చిన్న పాన్‌లో నూనె వేడి చేసి అది కాస్త వేడెక్కాక మసాలా కలిపిన వంకాయ గుజ్జును వేసి 2-3 నిమిషాలు తక్కువ మంటపై ఉడికించండి. ఇది రుచిని మరింత పెంచుతుంది. -తందూరి వంకాయను ఒక సర్వింగ్ బౌల్‌లోకి తీసుకోండి. పైన కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేయండి. దీనిని రోటీ, నాన్, పరాటా లేదా అన్నంతో సర్వ్ చేయవచ్చు. ఇది ఒక అద్భుతమైన సైడ్ డిష్ లేదా స్టార్టర్ గా ఉపయోగపడుతుంది.

## అసలు సిసలు పులావ్ అంటే ఇదిరా..



స్వీట్ కార్న్ పులావ్ తయారీకి కావలసిన పదార్థాలు -బాస్మతి బియ్యం - 1 కప్పు -స్వీట్ కార్న్ గింజలు - 1 కప్పు -ఉల్లిపాయ - 1 -టమోటా - 1 -పచ్చిమిర్చి - 2 -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్ -నెయ్యి లేదా నూనె - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1 టీస్పూన్ -ఆవాలు - 1/2 టీస్పూన్. -లవంగాలు - 3-4 -యాలకులు - 2-3 -దాల్చిన చెక్క- చిన్న ముక్క -కరివేపాకు - 1 రెమ్మ -పసుపు పొడి - 1/4 టీస్పూన్ -కారం పొడి - 1/2 టీస్పూన్ -ధనియాల పొడి - 1/2 టీస్పూన్ -గరం మసాలా - 1/4 టీస్పూన్ -ఉప్పు - రుచికి తగినంత -కొత్తిమీర -నిమ్మరసం. స్వీట్ కార్న్ పులావ్ తయారీ విధానం -ముందుగా బాస్మతి బియ్యాన్ని శుభ్రంగా కడిగి 30 నిమిషాలు నీటిలో నానబెట్టండి. -తర్వాత ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చిని సన్నగా తరిగి పెట్టుకోండి. -ఇప్పుడు ఒక మందపాటి అడుగు కలిగిన పాన్ లేదా కుక్కర్ లో నెయ్యి లేదా నూనె వేడి చేయండి. నూనె వేడెక్కిన తర్వాత జీలకర్ర, ఆవాలు,లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క వేసి కొద్దిగా వేయించండి. తర్వాత కరివేపాకు వేసి వేగనివ్వండి. -ఉల్లిపాయలు లేత గోధుమ రంగు వచ్చే వరకు వేగిన తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు పచ్చి వాసన పోయే వరకు వేయించండి. -తర్వాత తరిగిన టమోటాలు, పచ్చిమిర్చి వేసి టమోటాలు మెత్తగా అయ్యే వరకు ఉడికించండి. -తర్వాత పసుపు పొడి, కారం పొడి, ధనియాల పొడి, ఉప్పు వేసి బాగా కలిపి ఒక నిమిషం పాటు వేయించండి. -స్వీట్ కార్న్ గింజలు వేసి 2-3 నిమిషాలు పాటు వేయించండి. -ఇప్పుడు నానబెట్టిన బియ్యంలోని నీటిని వడగట్టి బియ్యం వేసి మెల్లగా కలపండి. 1-2 నిమిషాలు పాటు వేయించండి. -తర్వాత 1 కప్పు బియ్యానికి 2 కప్పుల నీరు పోయండి. రుచికి తగినంత ఉప్పు వేసి కలపండి. -పాన్ మూత పెట్టి మీడియం మంట మీద నీరు పూర్తిగా ఇంకిపోయే వరకు, బియ్యం మెత్తగా ఉడికే వరకు ఉడికించండి. కుక్కర్ లో అయితే, 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించండి. -స్టవ్ ఆఫ్ చేసి 5 నిమిషాలు పాటు మూత తీయకుండా అలాగే ఉంచండి. తర్వాత గరం మసాలా, తరిగిన కొత్తిమీర వేసి కలపండి. అంతే స్వీట్ కార్న్ పులావ్ రెడీ. -స్వీట్ కార్న్ పులావ్ ను పెరుగు, రైతా లేదా మీకు నచ్చిన కూరతో వేడిగా వడ్డించండి. కావాలనుకుంటే కొద్దిగా నిమ్మరసం పిండుకోవచ్చు.

# సినిమా న్యూస్



# ఎవరేమనుకున్నా పట్టించుకోను

ప్రముఖ నటి రష్మిక మందన్నా ఇప్పుడు పలు విషయాల్లో వార్తల్లో నిలుస్తున్నారు. వరుస సినిమాలతో బిజీగా ఉన్న రష్మిక ఇటీవలే టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండతో నిశ్చితార్థం చేసుకున్నారు. రష్మిక బాలీవుడ్ లో ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో చేసిన థామా సినిమా ప్రమోషన్స్ లో భాగంగా గత కొంతకాలంగా తనపై వస్తున్న పుకార్లపై రెస్పాండ్ అయ్యారు. రక్షిత్ శెట్టితో విడిపోయాక కన్నడ చిత్ర పరిశ్రమ తనను నిషేధించిందని కొంత కాలంగా వస్తున్న పుకార్లకు రష్మిక క్లారిటీ ఇచ్చారు. తనను ఏ ఇండస్ట్రీ బ్యాన్ చేయలేదని, కొన్నిసార్లు అపార్థాల వల్ల ఇలాంటి పుకార్లు పుట్టుకొస్తాయని తెలిపారు రష్మిక. ఇతరుల కోసం మనం జీవించకూడదని, మన పని మనం చేసుకుంటూ ముందుకెళ్లాలని రష్మిక అభిప్రాయపడ్డారు. రీసెంట్ గా రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్న కాంతార1 సినిమాపై కూడా రష్మిక రెస్పాండ్ అవలేదని ఆమెపై విమర్శలు రాగా, ఆ విషయంలో కూడా రష్మిక క్లారిటీ ఇచ్చారు. ఏ సినిమా అయినా రిలీజైన వెంటనే తాను చూడలేనని, కాంతార కూడా కొన్ని రోజులు ఆగాకే చూశానని, సినిమా చూసిన తర్వాత చిత్ర యూనిట్ కు కంగ్రాట్స్ చెప్తూ మెసేజ్ చేశానని, వాళ్లు కూడా దానికి థ్యాంక్స్ చెప్పారని రష్మిక వెల్లడించారు. అన్నీ విషయాలు అందరికీ తెలియవని, పర్సనల్ లైఫ్ లో జరిగే ప్రతీ విషయాన్ని కెమెరా ముందుకు తీసుకురాలేమని, తాను కూడా అన్ని విషయాలను సోషల్ మీడియాలో షేర్ చేసుకునే పర్సన్‌ను కాదని, అందుకే జనాలు ఏమనుకున్నా పెద్దగా పట్టించుకోనని, తన యాక్టింగ్ గురించి ఆడియన్స్ ఏం మాట్లాడతారనేదే తనకు ముఖ్యమని, దాన్ని



మాత్రమే తాను లెక్కలోకి తీసుకుంటానని రష్మిక స్పష్టం చేశారు. థామా సినిమా అక్టోబర్ 21న రిలీజ్ కానుండగా, ఆ తర్వాత నవంబర్ 7న ది గర్ల్ ఫ్రెండ్ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇవి కాకుండా రష్మిక పలు సినిమాలతో బిజీగా ఉన్నారు.

# దీపావళి ముందు దివ్వెలా వెలిగిపోతున్న వింక్ గాళ్



జయాపజయాలతో సంబంధం లేకుండా దక్షిణాది అంతటా అవకాశాలు అందుకుంటోంది ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క వింక్‌తో లక్షలాదిగా కుర్రకారు హృదయాలను దోచుకున్న ఈ బ్యూటీ ఏం చేస్తున్నా అందరి దృష్టి అటువైపే ఉంటోంది. కెరీర్ ప్రారంభించిన ఐదారేళ్ల తర్వాత కూడా వింక్ గాళ్ విన్యాసాల గురించి యూత్ మర్చిపోలేదంటే తనకు క్రేజ్ ఏమాత్రం తగ్గలేదనే అర్థం. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో వింక్ బ్యూటీ స్పీడ్ గురించి చెప్పాల్సిన పని లేదు. ఇన్ స్టా మాధ్యమంలో నిరంతర ఫోటోషూట్లను షేర్ చేస్తూ అగ్గి రాజేస్తోంది. ఈసారి దీపావళి కాన్సెప్టుతో అభిమానుల ముందుకు వచ్చింది. ట్రెడిషనల్ బ్లూ లెహంగా ధరించిన ప్రియా ప్రకాష్ దీపంలా వెలిగిపోతోంది. అలా అందంగా నవ్వేస్తూ అరిచేతిలో దివ్వెతో కనిపించింది. వెండితో ఎంబ్రాయిడరీ చేయబడిన నీలిరంగు లెహంగా.. కాంబినేషన్ స్లీవ్‌లెస్ బ్లౌజ్ - దుపట్టాతో ప్రియా ఎంతో అందంగా కనిపిస్తోంది. పండగ కాన్సెప్టును బట్టి అందమైన దుస్తులు ధరించడం ప్రియా ప్రకాష్ అలవాటు. ఇంతకుముందు దసరా వేళ దాండియా ఆడే పెళ్లికూతురులా కనిపించింది. ఇప్పుడు దీపావళికి దీపపు కాంతులను వెదజల్లే దివ్వెలా మారిపోయింది. చేతులకు డిజైనర్ గాజులు, చెవులకు అందమైన లోలాకులు ట్రెడిషన్ ని మరింత అందంగా ఇనుమడింపజేసాయి. ప్రస్తుతం ఈ అందమైన ఫోటోషూట్ ఇంటర్నెట్ లో యువతరం మనసులను గెలుచుకుంటోంది. ఎంపిక చేసుకున్న లెహంగా సాంప్రదాయబద్ధంగా కనిపించినా ప్రియాలోని అందాలను బోల్డ్ గా ఎలివేట్ చేసిందని కితాబిచ్చేస్తున్నారు. దీపావళి ముందే దీపపు కాంతులు వెదజల్లుతోందని ప్రశంసిస్తున్నారు. ప్రతిసారీ సంథింగ్ ఏదైనా స్పెషల్ గా ఆవిష్కరించినప్పుడే పొగడ్తలు అందుతాయి. ఇప్పుడు ప్రియా కూడా అలాంటి ప్రశంసల్ని ఆస్వాధిస్తోంది. ప్రియా ప్రకాష్ ఇటీవల %-%గుడ్ బ్యాడ్ అగ్లీ%-% చిత్రంలో నటించింది. ఆ తరవాత మరో పెద్ద సినిమాని ప్రకటించలేదు. ఈ బ్యూటీ నటించిన మలయాళ చిత్రం %-%కొల్లా%-% (2023) రెండేళ్ల తర్వాత ఓటీటీలో విడుదలై అందరినీ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సూరజ్ వర్మ దర్శకత్వం వహించారు.

# బుట్టబొమ్మ క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదుగా!




తెలుగు తెరపై కొన్నాళ్లుగా బుట్టబొమ్మ పూజా హెగ్డే కనిపించింది లేదు. కొన్ని సంవత్సరాల పాటూ టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజాకు రీసెంట్ గా తెలుగులో అవకాశాలు బాగా తగ్గిపోయాయి. కోలీవుడ్ లో అడపాదడపా అవకాశాలొస్తున్నాయి కానీ తెలుగులో మాత్రం చేతికి వచ్చిన సినిమాలు కూడా కొన్ని కారణాల వల్ల వెనక్కి వెళ్లిపోయాయి. ఇలాంటి టైమ్ లో పూజాకు ఓ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టులో ఛాన్స్ దక్కింది. దుల్కర్ సల్మాన్ హీరోగా ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్ లో రూపొందుతున్న సినిమాలో పూజా హీరోయిన్ గా ఎంపికైన విషయం తెలిసిందే. దుల్కర్ కెరీర్లో 41వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా %ణు%41 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తోంది. ఆల్రెడీ సెట్స్ పైకి వెళ్లి సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటుంది ఈ మూవీ. ఇక అసలు విషయానికొస్తే టాలీవుడ్ లో పూజాకి ఒకప్పుడున్నంత క్రేజ్ ఇప్పుడు లేదు. అందుకే అమ్మడికి అవకాశాలు దక్కడం లేదని అంతా అనుకున్నారు. కానీ పూజా క్రేజ్, మార్కెట్ ఏ మాత్రం తగ్గలేదని ఆమె ఈ సినిమాకు అందుకుంటున్న రెమ్యూనరేషన్ గురించి వింటే క్లారిటీ వస్తుంది. %ణు%41మూవీకి పూజా ఫ్యాన్సీ రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. %ణు%41 సినిమా కోసం పూజా హెగ్డే ఏకంగా రూ.3 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారని సమాచారం. దీన్ని బట్టి చూస్తే పూజా పాపులారిటీ ఏ మాత్రం తగ్గలేదని అర్థమవుతుంది. రవి నేలకుటిడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది.

# చిరు వెంకీ.. కామెడీ ఎలా ఉండబోతోంది?



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్ లో మన శంకర వర ప్రసాద్ గారు మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ గా రాబోతున్న ఆ సినిమాలో నయనతార హీరోయిన్ గా నటిస్తున్నారు. సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ మూవీలో కీలక పాత్రలో కనిపించనున్నారు. చిరు- అనిల్ కాంబో అంటూ అనౌన్స్మెంట్ రాగానే భారీ అంచనాలు పెట్టుకున్న మేకర్స్.. వెంకీ నటిస్తున్నారని తెలియడంతో వాటిని మరింత పెంచుకున్నారు. సినిమా కోసం అటు మెగాస్టార్, వెంకీ అభిమానులు.. ఇటు సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అనిల్ రావిపూడి ఎలాంటి ట్రీట్ ఇస్తారోనని చూస్తున్నారు. నిజానికి.. అనిల్ రావిపూడి సినిమాల్లో ఎంటర్టైన్మెంట్ ఏ రేంజ్ లో ఉంటుందో తెలిసిన విషయమే. ఎఫ్-2, ఎఫ్-3 సహా పలు సినిమాలే దానికి ఉదాహరణ. దీంతో మన శంకర వరప్రసాద్ గారు మూవీతో ఏం చేస్తారోనని ఎగ్జైటెడ్ గా ఉన్నారు. అయితే ఈసారి కూడా చిరు సినిమాతో ఫుల్ గా అనిల్ రావిపూడి నవ్వించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చిరంజీవి-వెంకటేష్ మధ్య కడుపు చెక్కలయ్యేలా నవ్వించగల ట్రాక్ ను రావిపూడి ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు మెయిన్ హైలైట్ గా నిలవనుందని.. థియేటర్ కు వచ్చిన ఆడియన్స్ అంతా ఖచ్చితంగా నవ్వుతారని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. అలాంటి ఓ హిలారియస్ ఎపిసోడ్ ను సిద్ధం చేస్తున్నారని వినికిడి. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారగా.. నెటిజన్లు స్పందిస్తున్నారు. ఒక్క అప్డేట్ సినిమాపై అంచనాలు పెంచుతుందని అంటున్నారు. ఈగర్లీ వెయిటింగ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. రీసెంట్ గా వెంకీ కామెంట్స్ ను గుర్తు చేస్తున్నారు. ఇటీవల వెంకటేష్.. చిరు మూవీలో తన పాత్ర చాలా ఫన్నీగా ఉంటుందని చెప్పారు. కాగా సినిమా విషయానికొస్తే.. మన శంకర వరప్రసాద్ గారు మూవీకి చిరు కుమార్తె సుస్మిత ప్రెజెంటర్ గా వ్యవహరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా.. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానుంది. త్వరలో డేట్ ను అనౌన్స్ చేయనున్నారు మేకర్స్.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com